# ప్రజాశక్తి

శనివారం 5 ఆగస్టు 2023 8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా




మచిలీపట్నంలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న యూనియర్ రాష్ట్ర కార్యదర్శి నూర్ మహమ్మద్

పంచాయతీ కార్మికులకు ఇచ్చిన

## హామీలు అమలు చేయండి

- ధర్నాల్లో నేతల డిమాండ్
- 17న చలో విజయవాడకు పిలుపు
- విజయవాడ, మచిలీపట్నంలలో నిరసన

**ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) :** గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఈనెల 17న చలో విజయవాడ (అసెంబ్లీ) చేపడతామని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి నూర్ మహమ్మద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, ఎన్ఎంఆర్ సిబ్బందికి బకాయి వేతనాలు విడుదల చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, టెండర్ల విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ఆధ్వర్యాన శుక్రవారం విజయవాడ ధర్నాచౌక్, మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద పంచాయతీ కార్మికులు ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామపంచాయతీ, స్వచ్ఛభారత్, ఎన్ఎంఆర్, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, వివిధ సెక్షన్లలో పనిచేస్తున్న కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లవుతున్నా హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. యూనియన్ కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొడాలి శ్రీనివాసరావు, ఎం.పోలినాయుడు, బి.భూషణం, సిహెచ్.సుబ్బారావు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు పోరాడి సాధించుకున్న 57, 132, 680 జీవోలను అమలు చేయడంలో ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తోందని విమర్శించారు. జిఒ 132 ప్రకారం



విజయవాడ ధర్నాలో మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఉమామహేశ్వరరావు

కార్మికులను పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని, గుర్తింపుకార్డులు ఇవ్వాలని, ప్రతి నెలా ఐదో తేదీలోపు వేతనాలు చెల్లించాలని, వివిధ క్యాడర్ల కార్మికులకు నెలకు రూ.20 వేల వేతనం ఇవ్వాలని, చనిపోయిన వారి అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. జిఒ 680 ప్రకారం క్లాప్‌మిత్ర (స్వచ్ఛభారత్) కార్మికులకు నెలకు రూ.10 వేలు వేతనం, ఆరు నుండి 18 నెలల వరకు ఉన్న బకాయి వేతనాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2015లో హైకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనాలు అమలు చేయాలని, టెండర్లు లేకుండా కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. టెండర్ల (మిగతా 6లో)



విజయవాడ రాణీగారితోటలో జరిగిన ప్రదర్శనలో కాశీనాథ్ తదితరులు

## మణిపూర్ ఘటనలపై కొనసాగుతున్న నిరసనలు

పలుచోట్ల శాంతిర్యాలీలు, ధర్నాలు, రౌండ్‌టేబుళ్లు

వార్తలు లోపలి పేజీల్లో



చల్లపల్లిలో జరిగిన నిరసన ప్రదర్శనలో అఖిలపక్ష నేతలు

## మాతృ వందనం కోసం నిరీక్షణ

- నాలుగు నెలలుగా సాయానికి నోచుకోని గర్భిణులు
- ఉమ్మడి కృష్ణాజిల్లాలో 4,500 మంది ఎదురుచూపు
- వెబ్‌సైట్లో సాంకేతిక సమస్యలతో తీవ్ర జాప్యం

**ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి**

ప్రధాన మంత్రి మాతృ వందనం (పిఎంఎంవివై) పథకం నాలుగు నెలలుగా అర్హులకు అందడం లేదు. ఈపథకం వెబ్‌సైట్లో మార్పులు చేస్తున్నామనే కారణాన్ని చెబుతూ లబ్ధిదారుల వివరాలు సంబంధిత పోర్టల్‌లో అప్‌లోడ్ చేసే అవకాశాన్ని నిలిపివేశారు. దరఖాస్తులు ఆన్‌లైన్ కాకపోవడంతోలాది మంది మహిళలు నగదు కోసం నెలల తరబడి ఎదరు చూడాల్సిన దుస్థితి ఏర్పడింది ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలని, తల్లీబిడ్డలకు పోషకాహారం నిమిత్తం ఆర్థిక సాయం అందించి మాతా శిశు మరణాలను తగ్గించాలనే లక్ష్యంతో పిఎంఎంవివై పథకాన్ని తీసుకువచ్చినట్లు ప్రభుత్వం చెబుతోంది. గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డపుట్టి, ఆ శిశువుకు టీకాలు పూర్తయ్యే వరకు మహిళకు



దశలవారీగా రూ.5 వేలు అందిస్తారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్లలో గర్భిణిగా నమోదైన వెంటనే ఆ ప్రాంత వైద్య సిబ్బంది పూర్తి వివరాలు సేకరిస్తారు. ఆశా వర్కర్లు ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే నిర్వహించి గర్భం దాల్చిన వారి వివరాలను సేకరిస్తారు. ఈ (మిగతా 6లో)

## రాజధానిలో ఇళ్లకు బ్రేక్...

## లబ్ధిదారుల్లో అయోమయం



తుళ్లూరులో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్న స్థానికులు

**ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి**

రాజధాని అమరావతిలోని ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణాన్ని నిలిపివేస్తూ రాష్ట్ర హైకోర్టు గురువారం స్టే ఇవ్వడంతో లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు. అక్కడ ఇళ్ల నిర్మాణం జరుగుతుందా లేదా అన్న సందేహం వ్యక్తం చేస్తున్నారు. రాజధాని అమరావతి పరిధిలో గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన 50,793 మంది లబ్ధిదారులకు కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి గతనెల 24న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈవ్యవహారంపై హైకోర్టులో కొంతకాలంగా విచారణ జరుగుతున్నా ప్రభుత్వం

### హైకోర్టు స్టేతో సంబరాలు చేసుకున్న స్థానికులు

హడావుడిగా శంకుస్థాపనకు పూనుకుంది. హైకోర్టు తుది తీర్పు వెలువడక ముందే తాము పేదల కోసం న్యాయపోరాటం చేసి విజయం సాధించామని సిఎం జగన్, మంత్రులు ఈ సందర్భంగా జరిగిన సభలో పేర్కొనడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో గురువారం హైకోర్టు స్టే ఉత్తర్వులు ప్రభుత్వ పెద్దలకు మింగుడు పడడం లేదు. రాజధాని అమరావతిలో ఇళ్ల స్థలాలను ఈఏడాది మే 26న సిఎం జగన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటపాలెంలో జరిగిన బహిరంగ సభలో రాజధానిలో ఇళ్ల నిర్మాణానికి జులై 8న తాను శంకుస్థాపన చేస్తానని సిఎం జగన్ ప్రకటించారు. దీంతో మే 26 నుంచి జులై మూడో తేదీ వరకు అధికారులు హడావుడి చేశారు. పట్టాల పంపిణీకి ముందే రాజధానిలో ఇళ్ల నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. కేంద్రం కూడా అనుమతులు మంజూరు చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వమూ ఇళ్ల నిర్మాణ శంకుస్థాపనకు హడావుడి చేసింది. అయితే జులై మొదటి వారంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి లేఖ అందింది. స్థలాల పంపిణీపై కోర్టులో కేసులున్నందున ఇళ్ల నిర్మాణానికి నిధులివ్వలేమని, కోర్టులో కేసులు తేలిన తర్వాత ఈ ఆర్థిక సంవత్సరం ముగింపులోగా ఇళ్ల నిర్మాణం ప్రారంభమైతేనే నిధులు ఇవ్వగలమని ఆ లేఖలో పేర్కొంది. దీంతో గతనెల 8న జరగాల్సిన శంకుస్థాపనను ప్రభుత్వం (మిగతా 6లో)

# కాగితాలకే హై లెవెల్ వంతెన పరిమితం


## వర్షం పడితే రాకపోకలు బంద్ - ఇబ్బందులు పడుతున్న ఐతవరం కీసర గ్రామాల ప్రజలు

**ప్రజాశక్తి - నందిగామ :** కేసర వంతెన హరితహారం గ్రామాల మధ్య 65వ నెంబర్ జాతీయ రహదారిపై హైలెవల్ వంతెన నిర్మించాలన్న ప్రతిపాదన కాగితాలకే పరిమితమైంది. మున్నేరు ఉగ్రరూపం దాల్చినప్పుడల్లా జాతీయ రహదారి స్తంభించిపోతుంది. రోజుల తరబడి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేషనల్ హైవే అధికారులు హై లెవెల్ వంతెన గురించి పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. ఎగువరాష్ట్రాల్లో వర్షాలు అధికంగా కురిసినప్పుడు, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం, వరంగల్ జిల్లాలో విస్తారంగా వర్షాలు పడినప్పుడు మున్నేరుకు భారీగా వరద చేరుతుంది. జాతీయ రహదారి నాలుగు లైన్లుగా విస్తరించిన తర్వాత మొట్టమొదటిసారిగా 2005లో మున్నేరు ఉగ్రరూపం దాల్చింది. రికార్డు స్థాయిలో 2.14 లక్షల క్యూసెక్కుల వరద చేరింది. ఐతవరం వద్ద రోడ్డు ఎక్కడంతో రోజులు ట్రాఫిక్ నిలిచిపోయింది. పటిష్టంగా నిర్మించిన కొత్త రోడ్డు సైతం నామరూపాలు లేకుండా ధ్వంసం అయినది. అప్పట్లోనే కేసర ఐతవరం మధ్య హై లెవెల్ వంతెన నిర్మించాలని ఆలోచన ప్రతిపాదన తెరపైకి వచ్చినవి. హైవే అథారిటీ అధికారులు ప్రతిపాదన గురించి పట్టించుకోలేదు. మున్నేరు రోడ్డు ఎక్కిన ప్రాంతంలో జాతీయ రహదారి ఎత్తు పెంచారు. ఆ తర్వాత రెండు మూడు సార్లు మున్నేరుకు భారీ వరద వచ్చినప్పటికీ పెద్దగా ఇబ్బందులు ఎదురు కాలేదు. 18 సంవత్సరాల తర్వాత మళ్లీ మున్నేరు రోడ్ ఎక్కింది. 1.80 లక్షల క్యూసెక్కులకు పైగా వరద రావడంతో మెరకు వేసిన ప్రాంతాలకు ఇరువైపులా జాతీయ రహదారిపై మున్నేరు విరుచుకుపడింది. రెండు రోజులు పాటు జాతీయ రహదారిపై వాహనాలు రాకపోకలు నిలిచి పోయినాయి. ఇతర మార్గాల్లో వాహనాలు మరలించినప్పటికీ వాహనాలు సిబ్బంది ప్రయాణికులు మనోవేదన గురయ్యారు తినడానికి తిండి గొంతు తడుపుకోవడానికి మంచి నీళ్ల లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను దష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ నిలిచిపోకుండా కేసర ఐతవరం గ్రామాల మధ్య హై లెవెల్ వంతెన నిర్మించాలని ప్రజల కోరుతున్నారు.

### హై లెవెల్ వంతెన నిర్మించాలి... న్యాయవాదులు

నందిగామ మండలం ఐతవరం గ్రామం వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారిపై హైలెవల్ వంతెన నిర్మించాలని నందిగామ న్యాయవాదులు మట్టా ప్రసాద్, మన్నం నారాయణ రావు, ఈ. రంగారావు, యు. ప్రసాద్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ రహదారుల సంస్థ డైరెక్టర్ ప్రాజెక్టు రిపోర్ట్ ప్రకారం జాతీయ రహదారి పై హైలెవల్ వంతెన నిర్మాణానికి అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. తరుచుగా వరదలు రావటం వల్ల జాతీయ రహదారి పై వరద నీరు చేరి వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే జాతీయ రహదారి పై హైలెవల్ వంతెన నిర్మించాలి.


ఐతవరం గ్రామం వద్ద జాతీయ రహదారిపై మునేరు వరద ఉధృతంగా ప్రవహించిన దృశ్యం (ఫైల్)


మాట్లాడుతున్న నందిగామ న్యాయవాదులు

# ప్రజాశక్తి వార్తకు స్పందన

## అంబారుపేటలో పారిశుధ్య పనులు వేగవంతం


శానిటేషన్ పనులు పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రావు

**ప్రజాశక్తి - నందిగామ :** నందిగామ మండలంలో అంబా రుపేట గ్రామంలోని దళితవాడలో పారిశుధ్యం మెరుగు పరిచినట్లు అంబారుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పేర్కొన్నారు. "అంబారుపేటలో పారిశుధ్యం అధ్వానం" అనే శీర్షికను ప్రజాశక్తిలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు స్పందించారు. శుక్రవారం ఉదయం అంబారుపేట గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి సున్నం, బ్లీచింగ్ చల్లించారు. బావి చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించారు. పిచ్చి మొక్కలు తొలగించారు. డ్రైనేజీల్లో పూడికలు తొలగించారు. ప్రతివారం ఎస్సీ కాలనీలో శానిటేషన్ చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు, వాలంటీర్లు, సచివాలయ కార్యదర్శి పాల్గొన్నారు.

## బూత్ స్థాయి సర్వేలో చిత్తశుద్ధి లేదు : టిడిపి

**ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** మండలంలో 47 బూత్‌లో ఇంటింటి సర్వే చిత్తశుద్ధితో జరగడం లేదని, బిఎల్వోలు బాధ్యతలను విస్మరించారని, ఎన్నికల విధులను నిర్వర్తించడంలో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని మండల టిడిపి అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ పాల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నేత విజయబాబు మాట్లాడుతూ ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 సెక్షన్ 31,32 ప్రకారం చర్యలు తీసుకోవాలని రెడ్డిగూడెం మండల తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జానాలపాటి వేణుగోపాల్ రెడ్డి, యువనాయకులు చాట్ల దేవారం, మల్లాది చిన్నలాజరు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరారనడం అవాస్తవం : సిపిఎం



మాట్లాడుతున్న కటారపు గోపాల్

**ప్రజాశక్తి- నందిగామ :** నందిగామ పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు చేయ టంలో సిపిఎం ముందంజలో ఉందని ఆ పార్టీ నందిగామ పట్టణ కార్యదర్శి కటారపు గోపాల్, పట్టణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, వి.రవి శేఖర్ అన్నారు. 30మంది సిపిఎం సభ్యులు టిడిపిలో చేరారని నందిగామ మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య చేసిన ప్రకటలను వారు ఖండించారు. శుక్రవారం ఉదయం నందిగామ సుందరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం నాయకులు మాట్లాడుతూ నందిగామ డివిఆర్ కాలనీ 18వ వార్డులో గురువారం రాత్రి 30 కుటుంబాలు వారు సిపిఎం నుండి తెలుగుదేశం పార్టీలో చేరారని మాజీ శాసనసభ్యురాలు ప్రకటన చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజాబలం తమ పార్టీకి ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఒకరిద్దరు వ్యక్తులను ప్రలోభపెట్టి పార్టీలో చేర్చుకోవటం ద్వారా ప్రజా ఉద్యమాలను దెబ్బతీయలేరన్నారు. ప్రజా పోరాటాలే అజెండాగా సిపిఎం ఉద్యమాలు చేస్తూ ప్రజల పక్షాన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిఆర్ కాలనీ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, పుల్లయ్య, నాగరాజు పాల్గొన్నారు.



మంత్రి నిర్ణయంపై వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## ఎస్ఎఫ్ఐ నిరసన

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** పాఠశాల, కళాశాలలో సనాతన ధర్మ ప్రచారాన్ని ప్రారంభి స్తున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ అన్నవరం నుండి పాఠశాల, కళాశాలలో సనాతన ధర్మ ప్రచారం కార్యక్రమం చేస్తామని మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రకటించడం సరికాదన్నారు.

## రాఘవాపురంలో కరపత్రాలు పంపిణీ

**ప్రజాశక్తి - నందిగామ :** విద్యుత్ చార్జీల పెంపుదల నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నందిగామ మండలం రాఘవాపురం గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు మాట్లాడుతూ సర్చార్జీలు పేరుతో ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవాపురం సిపిఎం నాయకులు కటారపు విట్టల్ రావు గ్రామస్తులు పాల్గొన్నారు.


రాఘవపురం గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు సైదులు

## 'మహిళలకు ప్రోత్సాహం టిడిపితోనే సాధ్యం'

**ప్రజాశక్తి - ఎ కొండూరు :** రాష్ట్రంలో మహిళలందరినీ అన్ని రంగాల్లో ప్రోత్సహించింది టిడిపి అని టిడిపి ఇన్చార్జ్ శావల దేవదత్తు అన్నారు. ఎ.కొండూరు గ్రామంలో శుక్రవారం జరిగిన భవిష్యత్ గ్యారెంటీ మహిళా శక్తి కార్యక్రమాన్ని మండల తెలుగు మహిళల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆస్తి హక్కు కల్పించి విద్యారంగంలో 33శాతం రిజర్వేషన్లు కల్పించింది టిడిపి అని అన్నారు. దిగవంత ఎన్టీఆర్ మహిళా యూనివర్సిటీలను స్థాపించి విద్యారంగంలో మహిళలకు సముచిత స్థానం కల్పించింది టిడిపి అని పేర్కొన్నారు. టిడిపి జెండాలను ఫ్లెక్సీలను తొలగించిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన ఏ కొండూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డి కష్ణారెడ్డి, అలవాల రమేష్ రెడ్డి, వనపర్ల డేవిడ్ రాజు, పిట్టా చైతన్య, రాజేష్ ఖన్నా, జి.రమేష్ రెడ్డి, బి.నాగ పద్మ, ఎన్.నాగమణి, ఉషారాణి, సంగీత, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో రాఘవేంద్ర పర్యటన

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** పట్టణంలోని విష్ణు ప్రియ నగర్‌లో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పర్యటించారు. ఈ సందర్భంగా అనధికార లేఔట్లను పరిశీలిం చారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ అన్నధికారికంగా చేసినటువంటి లేఅ వుట్ల లో ఎవరు ప్లాట్లను కొనవద్దని అనధికా రికంగా లేఔట్లు వేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరిం చారు. ఈ అనధికారిక లేఔట్ల పరిశీలనలో కౌన్సిలర్‌లు వట్టెం మనోహర్, వెంకట్రావు, పందుల రోశయ్య, డి ఈ శివ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## సాగునీరు విడుదల చేయండి : మంత్రి జోగి

**ప్రజాశక్తి - మైలవరం :** జి.కొండూరు మండలం కవులూరు గ్రామానికి చెందిన రైతులకు వెంటనే సాగునీటిని అందించాలని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఆదేశించారు. కవులూరు గ్రామానికి చెందిన రైతులు పోలవరం, తారకరామా ఎత్తిపోతల పథకం ద్వారా రావాల్సిన నీరు సకాలంలో రాకపోవడంతో రైతులు వేసిన వివిధ రకాల పంటలు దెబ్బతింటున్నాయని దీంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని గ్రామానికి చెందిన ఎలప్రోలు వెంకటేశ్వరరావు జడ్పిటిసి మంద జకరధరావు, రైతులు మంత్రి జోగు రమేష్ దష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి శుక్రవారం విజయవాడలోని తన కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.అధికారులతో చర్చించిన అనంతరం రెండు రోజుల్లో సాగునీటిని రైతులకు అందించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలపకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బెజవాడ వీరయ్య కవులూరు మాజీ ఎంపీటీసీ గుణదల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

## బియ్యం, నీటి ట్యాంకు బహూకరణ

**ప్రజాశక్తి - జగ్గయ్యపట:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల స్ఫూర్తితో పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసన సభ్యులు సామినేని ఉదయభాను నిరంతరం జరిగేలా ఏర్పాటు చేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి శుక్రవారం వెండి, బంగారం, నగల వర్తక సంఘం జగ్గయ్యపేట వారు తమ వంతుగా 2.5 క్వింటాల బియ్యం, షేక్ జాఫర్ 500 లీ.గల నీటి ట్యాంక్‌ను రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి వితరణగా అందజేశారు.

## డ్రైన్ల పనులకు శంకుస్థాపన

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** పట్టణంలోని 6వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న రెండు డ్రైన్లకు శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ సుమారు రూ.5 లక్షల ఖర్చుతో ఈ డ్రైన్ల నిర్మాణము చేపట్టినట్లుగా తెలిపారు. శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆలోచనలను అనుసరించి పట్టణంలో వివిధ అభివద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్లు, డ్రైన్ల నిర్మాణాల్లో నాణ్యతలు పాటించాలని కాంట్రాక్టర్లకు తెలిపారు. ఎప్పటికప్పుడు రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలను వాటి నాణ్యతలను పరీక్షించాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. 11వ వార్డులో కొర్రకూటి రాములు డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్నారని, వారికి వైయస్సార్ పెన్షన్ నెలకు రూ.10 వేలు మంజూరుకాగా పెన్షన్ నగదును నగదును కొర్రకూటి రాములుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఆకుల బాజీ, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పందుల రోశయ్య, గింజుపల్లి వెంకటరావు, వైఎస్సార్సీపీ నాయకులు దువ్వల రామకష్ణ, కొర్రకూటి సైదులు, మున్సిపల్ డి ఇ శివ కోటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర


## మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం

**ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం :** మొక్కలు నాటడం ద్వారా పర్యావరణానికి రక్షించుకోవచ్చు అన్నారు. కొండపల్లి మున్సిపల్ కమిషనర్ సిహెచ్.వెంకటేశ్వర్లు కొండపల్లిలోని హజరత్ సయ్యద్ షాబుఖారి ఆస్థానంలో ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా వారి తల్లి జ్ఞాపకార్థం మామిడి, పలు రకాల పండ్ల చెట్లు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్ని చెట్లను నాటారు. అనంతరం హజరత్ సయ్యద్ షాబుఖారీ నిత్య అన్నదాన లంగర్ ఖానాలో దర్గాకు వచ్చే యాత్రికులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కాలుష్య యుగంలో పర్యావరణాన్ని కాపాడాలంటే చెట్లు నాటడమే మార్గమని, అందులోనూ పండ్ల చెట్లను నాటడంతో అవి పదిమందికి ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అనంతరం అల్తాఫ్ బాబా మున్సిపల్ కమిషనర్‌ను శాలువాతో సత్కరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# ఓటర్ల జాబితా పరిశీలన వేగవంతం

● ఇన్చార్జి కలెక్టర్ అపరాజిత సింగ్

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలన కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపరాజిత సింగ్ ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు క్షేత్రాధికా రులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితా సవరణ, ఆడుదాం ఆంధ్ర, విద్యా సర్వే, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని ప్రాధాన్యత అంశంగా తీసుకొని ఈనెల 21వ తేదీలోగా పూర్తి చేయవలసి ఉందన్నారు. నిర్ణీత గడువు సమీపిస్తున్నందున ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తూ ఇంటింటి పరిశీలన కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు పురోగతి సరిగా లేదని ఇకనైనా ప్రత్యేక దష్టి సారించి అన్ని నియోజకవర్గాల్లో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఓటర్ల జాబితాను పక్కాగా పరిశీలించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా సరే సరైన పురోగతి రావాలన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో లింగ నిష్పత్తి అసాధారణంగా ఉందని దానిని సరిదిద్దాలన్నారు. ముఖ్యంగా 1020 కి లోబడి నిష్పత్తి ఉండాలన్నారు.అలాగే ఓటర్లు-జనాభా నిష్పత్తి కూడా సరిచూసుకోవాలని స్పష్టం చేశారు. మతి చెందిన, వలసపోయిన, వివాహమై వేరే ప్రాంతాలకు వెళ్లిన మహిళల ఓట్లను సరైన విధానం అనుసరించి తొలగించాలన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్ణయించిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రతి సచివాలయంలో ఐదు ఆటలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్లో ఓటర్ల నమోదు అధికారులు మున్సిపల్ కమిషనర్లు తహసిల్దార్లు ఎంపీడీవోలు పాల్గొన్నారు.



పాఠాలు చెబుతున్న ఇన్చార్జ్ కలెక్టర్ అపరాజితసింగ్

## పాఠాలు బోధించిన ఇన్చార్జ్ కలెక్టర్

**ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ :** ఫిజిక్స్, బయాలజీ, మాథ్స్ సబ్జెక్టులలో విద్యార్థినులకు ఇన్చార్డ్ కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ పాఠాలు బోధించారు. స్థానిక 44 వ డివిజనులోని నగరపాలక సంస్థ బాలికల పాఠశాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసిన జెసి సబ్జెక్టుల్లో పిల్లల పరిజ్ఞానాన్ని పరీక్షించారు. ఫిజిక్స్ ఉపాధ్యాయినిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఉన్నతాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థినులకు ప్రధానంగా సైన్స్ సబ్జెక్టులో వారి పరిజ్ఞానాన్ని పరీక్షించడం జరిగిందన్నారు. అయితే బయోలజీలో విద్యార్థినులు సంతప్తికరంగా సమాధానాలు చెప్పినా, ఫిజిక్స్ సబ్జెక్టులో మాత్రం పిల్లలు పెద్దగా పరిజ్ఞానం చూపలేదని తెలిపారు. కాగా ఫిజిక్స్ ఉపాధ్యియినికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు అందించే మిడ్డే మీల్స్ తీరు, నాణ్యత పరిశీలించాని చెప్పారు. ఇకపై జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలల్లో తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఈఓ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత హోమియో మందుల పంపిణీ

**ప్రజాశక్తి-గన్నవరం :** వాతావరణ మార్పులకు అనుగుణంగా వచ్చే కళ్లకలకలు నివారణకు ముందస్తుగా పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ముఠా కార్మికులకు హెూమియో మందులు పంపిణీ చేశారు. బాపులపాడు , వీరవల్లి పంచాయతీ పరిధిలో 320 మందికి హెూమియో మందులు పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కళ్ల కలకలు ద్వారా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తమ వంతు సామాజిక బాధ్యతగా మమతల పందిరి పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత హెూమియో ముందులు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మమతల పందిరి వ్యవస్థాపక ఛైర్మన్ లంక రమేష్ తెలిపారు. హెూమియో మందులు తీసుకోవటం ద్వారా కళ్లలో ఎటువంటి ఇన్ఫెక్షన్ రాకుండా కాపాడుతోందన్నారు. ముఠా వర్కర్స్, రోజువారి కూలీలు, పారిశుధ్య కార్మికులు, యాచకులు, మురికివాడలలో నివసించే 320 మంది కూలీలకు ఉచితంగా హెూమియో మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ అధినేత పరుచూరి రామకష్ణ 1000 మంది నిరుపేదలకు ఉచిత హెూమియో మందులు సమకూర్చామని,బాపులపాడు మండలం లోని గ్రామాల్లో రేపు ఎల్లుండి నిరుపేదలకు హెూమియో మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సామాజిక కార్యకర్తలు పొట్లూరి శ్రీ సత్య ఫణీంద్ర కుమార్, నేరుసు నాగేశ్వరరావు, వడ్డీ వాసవి, యార్లగడ్డ సత్యనారాయణ పాల్గొన్నారు.

## అక్విడెక్ట్ పనులు పూర్తిచేశామనడం హాస్యాస్పదం : బుద్ధప్రసాద్

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** పులిగడ్డ అక్విడెక్ట్ పనులు ఏప్రిల్ నెలలోనే చేశామంటూ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చెప్పడం ఈ ఏడాదికే పెద్ద జోక్ కానీ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రకటనపై శుక్రవారం బుద్ధ ప్రసాద్ స్పందిస్తూ దివిసీమ జీవనాధారం పులిగడ్డ ఆక్విడెక్టు పై ఎమ్మెల్యే అసత్యాలు చెప్పడం సరికాదన్నారు. వాస్తవ స్థితిని పరిశీలిస్తే ఆక్విడెక్టు మొత్తం చిల్లులు పడి ఎప్పటికీ నీరు కారిపోతుందన్నారు. తమ కళ్ళ ముందు సిబ్బంది పిచ్చి మొక్కలు పీకారని, గోడకు రాలిపోయిన సిమెంటు లస్కర్లతో ప్లాస్టింగ్ చేయించారని తెలిపారు. ఇన్ని రిపేర్లు కళ్ళ ముందు కనిపిస్తుంటే పనులు అయిపోయాయని ఎమ్మెల్యే చెబుతున్న నేపథ్యంలో పనులు కాకుండానే బిల్లులు చేసుకున్నారా అని అనుమానం కలుగుతుందన్నారు. దివిసీమ రైతులు ఆక్రిడేక్టు పరిశీలించి నిజాలు గ్రహించాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 25 ఉద్యమం యధావిధిగా కొనసాగుతుందని బుద్ధ ప్రసాద్ స్పష్టం చేశారు.

## పేదలకు సేవలందించడం అభినందనీయం : సిఐ

**ప్రజాశక్తి-గుడివాడ :** పేదలకు వేశపోగు మెమోరియల్ చర్చి అనేక సేవలు కార్యక్రమాలు చేస్తు అదుకోవడం అభినందనీయమని 2టౌన్ సిఐ తులసీధర్ అన్నారు. శుక్రవారం స్థానిక గుడ్మెన్పేటలోని లవ్ అండ్ కంపాషన్ మినిస్ట్రీస్ వేశపోగు జాకబ్ మెమోరియల్ చర్చ్ వేశపోగు జాక్ టీమ్, జాక్ బ్రెంట్రాయ్, రేవ. వేశపోగు విజయబాబు ఆధ్వర్యంలో చిన్నారులకు అవసరమైన నిత్యవసర వస్తువులను అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టూటౌన్ సిఐ తులసీధర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్య ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాచర్ల రామకష్ణ (ఆర్.కె) పాల్గొన్నారు.


బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

## విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు

**ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 13 సచివాలయాలలో ఉన్న అన్ని పాఠశాలలలో కిషోర్ బాలికల కు హిమోగ్లోబిన్ టెస్ట్ చేశామని పిహెచ్సి వైద్యాధికారిని సాయి ప్రసన్న తెలిపారు. శుక్రవారం మండలంలోని పాఠశాలలో విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించారు. ఎప్పుడైతే పిల్లలలో హిమోగ్లోవిన్ శాతం తక్కువగా ఉంటుందో వారు అనిమియాగా ఉన్నట్లు లెక్క అని, ఐరన్ లోపం వల్ల రక్తహీనత వస్తుందన్నారు. ఈ రక్తహీనత ను ఐరన్, విటమిన్ సి సప్లిమెంట్లు తీసు కోవడం ద్వారా మరియు ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహారం పదార్థాలను తీసుకోవడం ద్వర హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచ వచ్చును అని తెలిపారు. ప్రతి గురువారం పాఠశాలల్లోని విద్యార్థులకు మద్యాహ్నం భోజనం అనంతరం ఐఎఫ్ఏ మాత్రలు ఆరోగ్య కార్య కర్త లు, ఆశా ల సహకారంతో ఉపాధ్యాయులు పర్యవేక్షణలో ఇస్తున్నామని తెలిపారు.

## 'డయల్ యువర్ పోలీస్ కమిషనర్'కు 14 ఫిర్యాదులు

**ప్రజాశక్తి-విజయవాడ :** ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడానికి ఆయా పోలీస్టేషన్ల ఎస్హెచ్ఓలు చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా ఆదేశించారు. డయల్ యువర్ పోలీసు కమిషనర్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కేటాయించిన 0866-2490613 అనే నెంబర్ కు ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ కమీషనర్ గారికి తెలిపారు. ప్రజలు తెలిపిన సమస్యల్లో ట్రాఫిక్, అసాంఘిక శక్తులు, కుటుంబ కలహాలు, ఆర్ధికనేరాలు, స్థలం తగాదాల తదితర ప్రజలు 14 కాల్స్ చేసి, పోలీస్ కమీషనర్కు వివరించారు. ఈ వచ్చిన సమస్యలను ఆయా పోలీస్ స్టేషన్ల యస్.హెచ్ ఓలు,ట్రాఫిక్ అధికారులతో సిపి మాట్లాడి సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించాలని సిపి ఆదేశించారు.

## పాఠశాల నిర్వహణపై హెచ్ఎంలకు శిక్షణ

**ప్రజాశక్తి-గన్నవరం :** తోటపల్లి హీల్ ప్యారడైజ్ పాఠశాలలో ఎన్టీఆర్, కృష్ణ, ఏలూరు జిల్లాలోని 200 మంది ప్రధానోపాధ్యాయులకు పాఠశాల నాయకత్వ శిక్షణ శిబిరాన్ని కష్ణాజిల్లా డిఈఓ సుల్తానా శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులుగా ఏఏ బాధ్యతలను కలిగి ఉండాలో, విధి నిర్వహణలో కర్తవ్యాన్ని నిర్వహించడం మొదలగు విషయాలను, విద్యార్థుల అభివద్ధికి ఏ విధమైనటువంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. ఎడ్యుకేషనల్ ఇనీషియేటివ్స్ నుండి వచ్చిన విద్యా బందం తరగతి గది ఆధారిత పరీక్షల గురించి పవర్ పాయింట్ ద్వారా వివరించారు. కోర్స్ డైరెక్టర్, సమగ్ర శిక్ష జాయిన్ డైరెక్టర్ శ్రీ బి విజయభాస్కర్కోర్స్ ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. రెసిడెన్షియల్ పద్ధతిలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి ఏలూరు జిల్లా సమగ్ర శిక్ష అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్, భీమడోలు మండల విద్యాధికారి 2 భాస్కర్ కుమార్, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిఇఒ సుల్తానా

## ధరల పెరుగుదలతో ప్రజలపై భారం : టిడిపి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల

**ప్రజాశక్తి-గుడివాడ :** వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సామాన్యుడికి నిత్యవసరవస్తువుల నుండి పెట్రోలు అమ్మకాల వరకు ఇతర రాష్ట్రాలకు, మనరాష్ట్రానికి ధరలలో వ్యత్యాసం కనబడుతున్నా ఈ ప్రభుత్వానికి బుద్దిరావడంలేదని మాజీ ఎమ్మెల్యే, టిడిపి పరిశీలకుడు నల్లగట్ల స్వామిదాసు అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ టిడిపి అధ్వర్యంలో జరుగుతున్న భవిష్యత్ భద్రత కార్యక్రమాన్ని మరింతగా ప్రజలలోకి తీసుకువెళ్లి ఈ ప్రభుత్వం సామాన్యుడిని ఏ విధంగా దొచుకుంటుందో తెలియజేస్తామన్నారు. రాష్ట్రం పూర్తిగా అప్పుల ఉబీలో కురుకుపోయిందన్నారు. సంక్షేమ పథకాలపేరుతో ప్రజలను దోచుకుంటున్నారన్నారు. ప్రజల కోసం పోరాటలు చేసే ప్రతిపక్షలపై అక్రమంగా కేసులు పెడుతున్నారన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు దింట్యాలా రాంబాబు, కార్యదర్శి పోలాసీ ఉమా, నాయకులు షేక్ జానీషరీఫ్, కంచర్ల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాశక్తి ఉయ్యూరు :** నేత్ర సంరక్షణలో విద్యార్థులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఉయ్యూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు యం.డి. ఇస్మాయిల్ సూచించారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సమత శంకర నేత్రాలయ కంటి వైద్యశాల నేతత్వంలో కండ్ల కలక వ్యాధి అవగాహన వైద్య శిబిరాన్ని నిర్వహించి నివారణ మందులను, విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత ప్రాధాన్యత ఇవ్వాలని , ఇన్ఫెక్షన్ సోకినవారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, తరుచూ చేతులు శుభ్రంగా కడుకోవడం, వారు వాడిన టవల్స్, బెడ్షీట్స్, కర్చీఫ్, దిండ్లు వంటివి ఇతరులు వినియోగించకపోవడం వల్ల వ్యాప్తిని నివారించవచ్చని నేత్ర వైద్య నిపుణులు విద్యార్థులకు వెల్లడించారు. కార్యక్రమంలో సమత శంకర నేత్ర చికిత్సాలయ ఇంచార్జ్ సుమంత్, లయన్స్ క్లబ్ కార్యదర్శి నల్లా శ్రీనివాస్, ట్రెజరర్ పూర కిషోర్ ,జడ్. సి.ఎస్.రామసత్య కిషోర్,లయన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.




## వ్యవసాయ సలహా మండలి సమావేశం

**ప్రజాశక్తి గూడూరు :** గూడూరు మండలంలోని మల్లవోలు గ్రామంలో గ్రామ స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం సర్పంచ్ సాంబయ్య అధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ జన్ను రాఘవ రావు మాట్లాడారు. మల్లవోలు గ్రామంలో పంట కాలువలు డ్రైనేజీ వ్యవస్థలను సత్వరమే బాగు చేయాలని, రైతుల అడంగల్ ను రెవెన్యూ సిబ్బంది సరిచేయాలని, పంట కాలువల మీద డ్రైనేజీలపై ఉన్న పాడైన వంతెన స్థలంలో కొత్త వంతెనలు నిర్మించాలని, పంట నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలను త్వరగా అందించాలని ఎరువులు కూడా పూర్తి స్థాయిలో రైతులకు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం అగ్రి అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ వర్ణం మహా లక్ష్మయ్య నాయుడు, గ్రామ అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ టి వి వి హరినాథ్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, మచిలీపట్నం ఏడిఏ జీవీ శ్రీనివాసరావు, గూడూరు మండల వ్యవసాయ అధికారి జివి శివప్రసాద్, గ్రామ వ్యవసాయ సహాయకులు జి రాజలక్ష్మి, యార్లగడ్డ నాగేశ్వరావు రైతులు పాల్గొన్నారు.

## నాటికల ప్రదర్శన

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2022 సంవత్స రానికి గాను ప్రతిష్టాత్మ కంగా నిర్వహించే నంది నాటకోత్సవాల్లో పాల్గొనేం దుకు సిద్ధమైన రెండు నాటికలను కొండపల్లి డి ఏవి స్కూల్ వేదికపై ప్రదర్శించారు. వైటిపిఎస్ కల్చరల్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం వారి ప్రదర్శించిన సాంఘిక నాటిక ఎనిమి రెండవ నాటిక డిఏవి పబ్లిక్ స్కూల్ కొండపల్లి వారు ప్రదర్శించిన బాలల సాంఘిక నాటిక తధా బాల్యంను ప్రదర్శించారు. ఈ రెండు నాటికలకు ప్రజానాట్యమండలి కవి రచన దర్శకత్వం వహించారు. మొదటి నాటికైన ఎనిమి నేటి విద్యార్థుల తల్లిదండ్రుల మనస్తత్వాలను ఆవిష్కరించి ప్రేక్షకులను ఆలోచింపజేసింది ఈ నాటికలో బికేఎన్ఎస్ ప్రసాద్ గుడివాడ లహరి కొండపల్లి అప్పారావు సిహెచ్ రమేష్ బి హరి వానపల్లి సురేష్ పి.నాగ రాజేష్ నటించారు. రెండో నాటికైన సదా బాల్యం పెద్దలు చేసే తప్పులు పిల్లలకి అలవాట్లుగా మారతాయని చెప్పేదొకటి చేసేది ఒకటిగా ఉండకూడదని తెలియజేస్తూ ఆద్యంతం ప్రేక్షకులను ఆలోచింపజేసేలా నాటిక ప్రదర్శన కొనసాగింది ఇందులో బాలలు బి.సాయి శ్లోక తన్వి హర్ష మైటీ మణికంఠ దిగ్విజయ్ బి హర్షవర్ధన్ కె పార్థు మహేష్ నటించారు.

## విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** విద్యార్థులు తమతమ రంగాల్లో నైపుణ్యాలను సాధించాలని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి పి లక్ష్మణస్వామి అన్నారు. ఆ కళాశాల ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'ఎనలాగ్ ఐసీ అప్లికేషన్స్' అంశంపై వర్క్‌షాప్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మణస్వామి మాట్లాడుతూ నూతన సాంకేతిక విప్లవం నేపథ్యంలో అన్ని రంగాల్లోనూ విస్తతమైన ప్రగతి చోటు చేసుకుంటుందన్నారు. విద్యార్థులు తమతమ రంగాలకు సంబంధించి వస్తున్న ఆవిష్కరణలను తెలుసుకొని వాటిపై పట్టు సాధించాలని సూచించారు. ముఖ్యవక్తగా హాజరైన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఎస్ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ ఇంటగ్రేటెడ్ సర్క్యూట్స్ ఉపయోగాలు, వాటిని వినియోగించి తయారు చేసే నమూనాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జే లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఏ పతాంజలిశాస్త్రి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఏ రవి కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## 7న సామూహిక నిరసన దీక్ష

**ప్రజాశక్తి - మైలవరం :** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 7న విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే సామూహిక నిరసన దీక్షను జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ యూనియన్ జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు అనిల్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

## భజన మాస్టారు హసన్ సంస్మరణ సభ

**ప్రజాశక్తి - నందిగామ :** నందిగామ పట్టణంలోని ముక్కోటి మండపంలో భజన మాష్టారు షేక్ హసన్ సాహెబ్ సంస్మరణ సభ కార్యక్రమం నిర్వహిం చారు. లయన్స్ క్లబ్,వాసవీ క్లబ్, నందిగామ హిందూ ట్రస్ట్, శ్రీ అయ్యప్ప సేవా సంఘం, పర్యావరణ పరిరక్షణ సమితి, అన్నపూర్ణ సేవాసమితి, హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భజన మాష్టారు హసన్ షాహెబ్కు నివాళులర్పించారు.

## అక్రమంగా ఇసుక తరలింపుపై కేసులు

**ప్రజాశక్తి - గంపలగూడెం:** మండలంలోని కనుమూరు రేవు నందు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా వచ్చిన సమాచారం మేరకు స్థానిక ఎస్సై పి రాంబాబు తన సిబ్బందితో దాడి చేశారు. శుక్రవారం ఉదయం జరిగిన ఈ సంఘటనలో రెండు ట్రాక్టర్లు, ఇద్దరు డ్రైవర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే ఈ అక్రమ ఇసుక ట్రాక్టర్లకు చెందిన ఇద్దరు యజమానులపై మరో కేసు నమోదు చేసినట్లు రాంబాబు వివరించారు.

## 'నా దేశం నా భూమి' శిలాఫలకాలకు భూమి ఎంపిక

**ప్రజాశక్తి - గంపలగూడెం:** కేంద్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన నా దేశం, నా భూమి, కార్యక్రమాల్లో భాగంగా శిలాఫలకాన్ని ఏర్పాటు చేయుటకు స్థానిక ఎంపీడీవో వై పి రెడ్డి భూప్రదేశాన్ని ఎంపిక చేశారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమత మహెూత్సవ్ చేయడంలో భాగంగా మేరీ మాటి, మేరీ దేశ్, నా భూమి నా దేశం, నేల తల్లికి వందనం, వీరులకు వందనం కార్యక్రమం వివరించారు. సదరు సలాఫలకాలను అన్ని గ్రామాల్లో వెంటనే ఏర్పాటు చేయాలని ఉపాధి హామీ ఉద్యోగులను ఎంపీడీవో ఆదేశించారు.

# మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలి

**ప్రజాశక్తి - విజయవాడ :** మణిపూర్‌లో శాంతిని నెలకొల్పి, అక్కడ జరుగుతున్న అమానవీయ ఘటనలను నివారించాలని, బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ మత సామరస్యం వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థినీ, విద్యార్థులు, యువత రాణాగారితోటలో భారీ ప్రదర్శన నిర్వహించారు. బాలాజీనగర్ డొంక రోడ్డు నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన గుంటూరు బాపనయ్య భవన్ వరకు సాగింది. మణిపూర్ ఘటనలను నివారించాలని, శాంతిని నెలకొల్పాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ప్రదర్శనలో చేసిన నినాదాలు హెూరెత్తాయి. ప్రదర్శనుద్దేశించి కాశీనాద్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రాన్ని రావణాకాష్టంలా మార్చిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి ఒక్క క్షణం కూడా గద్దెమీద ఉండే అర్హత లేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు సిటీ కమిటీ నాయకులు తమ్మిన చంద్రశేఖర్, కందుకూరి వెంకటేశ్వరరావు, వై.కృష్ణ, వరప్రసాద్, ఈశ్వరరావు, అప్పలనాయుడు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పి, అక్కడి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతూ కృష్ణలంక 22వ డివిజన్ సిపిఎం, ఐద్వా ఆధ్వర్యంలో వేర్వేరుగా ఇంటింటికీ కరపత్రాల పంపిణీ చేస్తూ ప్రచార కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, ఐద్వా నాయకులు తాతా రోశమ్మ మాట్లాడుతూ...మణిపూర్‌లో అన్ని రాజకీయపక్షాలతో ఒక శాంతి కమిటీని ఏర్పాటు చేసి, శాంతిభద్రతలను కాపాడాలని కోరారు. ప్రస్తుతం మత ఘర్షణలు



నందిగామలో కరపత్రాలు పంపిణీ...

హర్యానాకు కూడా వ్యాపించాయని, ఇటువంటి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, మతోన్మాద బిజెపిని అధికారం నుంచి ఇంటికి సాగనంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తాతాసాంబయ్య, కాయల లక్ష్మణరావు, టి తాండవకృష్ణ, ఐద్వా నాయకులు విజ్జి దమయంతి, ఎస్‌కె జాన్‌బి , కాయల కుమారి, బత్తుల తవితమ్మ పాల్గొన్నారు.

**నందిగామ :** మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం సిపిఎం ఆధ్వర్యంలో నందిగామ పట్టణంలోని 18వ వార్డులో కరపత్రాలు పంపిణీ చేసి నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నందిగామ పట్టణ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న మణిపూర్ మారణహెూమాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

**వీరులపాడు :** ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చాట్ల రవి, సైదులు, మోష బాబు దస్తగిరి పాల్గొన్నారు.

**హెల్త్ యూనివర్శిటీ :** మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ చర్చిస్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 4 గంటలకు నగరంలోని బిషప్ అజరయ్య హైస్కూల్ గ్రౌండ్ నుండి భారీ కొవ్వొత్తుల శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు, మోన్సిగ్నోర్ మువ్వల ప్రసాద్ , సిఎస్ఐ బిషప్ జార్జి కొర్నేలియస్ తెలిపారు. నగరంలోని బిషప్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని అన్ని క్రైస్తవ సంఘాలు ఈర్యాలీలో పాల్గొని మణిపూర్ బాధితులకు మద్దతు తెలిపి భరోసా



వీరులపాడులో కరపత్రాలు పంపిణీ...

కల్పించడం జరుగుతుందన్నారు. ఈకొవ్వొత్తుల భారీ శాంతి ర్యాలీ బిషప్ అజరయ్య గ్రౌండ్ నుండి ప్రారంభమై శిఖామణి సెంటర్, రెడ్ సర్కిల్, సియస్ఐ సెయింట్ పాల్స్ బసిలిక చర్చి రోడ్డు తదితర ప్రాంతాలలో జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో క్రైస్తవులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



## పోరుయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**సింగ్‌నగర్ :** జూలై 28 నుంచి ఈనెల 8 వరకూ జరుగుతున్న ఐద్వా పోరుయాత్రలో భాగంగా విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఐద్వా సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో కష్ణ హోటల్ సెంటర్ వద్ద యం.బి.భవన్‌లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐద్వా సెంట్రల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులైన కె.సరోజా, జి.ఝాన్సీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐద్వా పోరాడుతుందని, ఐద్వా ఆలిండియా నాయకులు బందాకారత్ పాల్గొనే బహిరంగ సభలో మహిళలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యస్.కె. ఆష, బి.అమ్ములు, స్వప్న, కుమారి, చంద్రమణి పాల్గొన్నారు.

# పలు సమస్యలపై సభ్యుల ఆగ్రహం

**ప్రజాశక్తి - వత్సవాయి :** ఆర్‌డబ్ల్యుఎస్ విద్యుత్ శాఖ అధికారులు పటిష్టంగా పనిచేయటం లేదని గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు సొసైటీ అధ్యక్షులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలి పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సాధారణ సమావేశం ఎంపిపి పోలీసు రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా వైద్యాధి కారిణి హసీత మాట్లాడుతూ గ్రామాల్లో కండ్ల కలకలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాణాంతక వ్యాధి కాదని, అన్నారు. ఎఎన్ఎంల దగ్గర గ్రామ సచివాలయాల్లో మందులు అందుబాటులో ఉన్నాయని ఉచితంగా ఇస్తున్నారని చెప్పారు. పోలంపల్లి సొసైటీ అధ్యక్షుడు కాటేపల్లి రవికుమార్, మాట్లాడుతూ మూడు నెలల క్రితం 30 కరెంటు స్తంభాలు పడిపోతే, కాకుండా ఇటీవల వరదల వల్ల వర్షాలకు మూడు ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోతే వాటిని మరమ్మతులు చేసి కరెంటు ఎఇ పని చేయలేదని ఆగ్ర వ్యక్తం చేశారు. ఏడి దష్టికి తీసువెళ్లిన అధికారి పనిచేయలేదని ఆరోపించారు. వత్సవాయి గ్రామ సర్పంచి భూక్య సీతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో పేద ప్రజలకు వైద్యం అందటం లేదని, పాటించడం లేదని, డెలివరీ కేసులు వస్తే జగ్గయ్యపేట పంపిస్తు న్నారని అక్కడినుంచి విజయవాడ పంపించడంతో గర్భిణీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రవర్ వ్యక్తం చేశారు. ప్రాథమిక చికిత్సలు కూడా చేయటం లేదని డబ్బాకుపల్లి గ్రామ సర్పంచి కొట్టే నాగేశ్వరావు ఆరోపించారు. మంగోళ్ళు గ్రామ సర్పంచి మాట్లాడుతూ జగనన్న కాలనీలో 33 లెవెన్ కె.వి.మార్చమని ఎన్పోసార్లు అధికారి దష్టికి తీసుకెళ్లిన లేదని ఆగ్ర వ్యక్తం చేశారు. 20 గహాలు లబ్ధిదారులు కరెంటు తీగలు అడ్డం రావడం వలన గృహ నిర్మాణాలు తట్టుకోలేకపోయారని ఇది అధికారులు వైఫల్యమే కారణమని ఆగ్రహ వ్యక్తం చేశారు. గ్రామాల్లో మంచినీటి సరఫరా నిలిచి పోయిందని ఆర్డబ్ల్యూఎస్ అధికారి పనితీరు బాగాలేదని వేమర సొసైటీ అధ్యక్షులు



మాట్లాడుతున్న పోలంపల్లి సొసైటీ అధ్యక్షులు కాటేపల్లి రవికుమార్

వేమిరెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి, రంగు శెట్టి ముత్తయ్య, పండగ శ్రీనివాసరావు, ఆగ్రహం చేశారు. ఈ సమావేశం భాషాభాషగా సాగింది. ఎంపీపీ గొలుసు రమాదేవి మాట్లాడుతూ అధికా రులు సమన్వయంతో పనిచేయాలని మండల అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఎంపీడీవో చిన్నారావు, వైస్ ఎంపీపీ కోలికపోగు వెంకటేశ్వర్ల, కాటేపల్లి రామలక్ష్మి, జడ్పిటిసి ఏసుపోగు దేవమని శ్రీనివాసరావు, మండల పరిషత్ సూపర్డెంట్ రాజు, తాసిల్దార్ కార్యాలయ సూపర్డెంట్ మాడుగుల రవి, మండల సమైక్య అధ్యక్షురాలు గంగిపోగు శిరీష రమేష్, పీఎం సుధారాణి, ఏపీ రాఘవ, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సుప్రీం తీర్పు హర్షణీయం

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి సంబంధించి శుక్రవారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మరియు విజయవాడ నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్ర భవన్ వద్ద బాణాసంచ కాల్చి, స్వీట్లు పంచుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నరహరిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ మంచి మనిషికి మంచే జరుగుతుందని రాహుల్ గాంధీ పట్ల సుప్రీంకోర్టు స్టే తో నిజమైందన్నారు.

## ఘనంగా హరిత భారత్

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా హరిత భారతి కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ లావణ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం పట్టణంలోని ప్రధాని వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్లకార్డులతో మొక్కల పెంపకం, మొక్కల సంరక్షణపై నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. పట్టణ ఎస్సై రామారావు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ఇద్దరిపై కేసు

**ప్రజాశక్తి - గంపలగూడెం:** మండలంలోని నెమలి గ్రామంలో గురువారం జరిగిన కొట్లాట కేసులు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎఎస్ఐ డి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఖమ్మం జిల్లా మధిర మండలం రామచంద్ర పురానికి చెందిన గ్రామస్తులకు నెమలి గ్రామ రెవెన్యూ పరిధిలో పొలం ఉన్నది. రామకృష్ణ పురానికి చెందిన బట్ట కష్ణ, పామర్తి రామకష్ణలు తన పొలంలో పనిచేసుకుంటుండగా, అదే గ్రామానికి చెందిన మడిపల్లి బుచ్చిబాబు, నాగరాజులు అక్కడికి వచ్చి ఉద్దేశపూర్వకంగా బట్ట కృష్ణపై దాడిచేయడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## కూలి రేట్లు పెంచకపోతే 10 నుంచి పనులు బంద్

**ప్రజాశక్తి-విజయవాడ :** ముఠా కార్మికులకు కూలి రేట్లు పెంచక పోతే ఈ నెల 10 నుంచి పనులు బంద్ చేసి కార్మికులు సమ్మెలోకి వెళ్లడం జరుగు తుందని ముఠా వర్కర్స్ యూనియన్ నేతలు హెచ్చరిం చారు. శుక్రవారం గవర్నర్‌పేట అన్నపూర్ణ థియేటర్ వద్ద కార్మికులతో ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గ్రూప్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాములు, ఎం.బ్రహ్మయ్య, సి.ఐ.టి.యు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు మాట్లాడుతూ ముఠా కార్మికులకు సాంప్రదాయ ప్రకారం రెండు సంవత్సరాలకు ఒకసారి కూలి రేట్లు పెరుగుతాయని సాంప్రదాయ ప్రకారం పెంచాల్సిన కూలి రేట్లు పెంచమని షాపుల యజమా నులను, అసోసియేషన్లను అడిగితే సమాధానం వారి నుంచి రాలేదన్నారు.

## ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించకపోతే 'చలో సెక్రటేరియట్' : యుటిఎఫ్

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** బదిలీలు, ప్రమోషన్స్ పూర్తయి రెండు నెలలు పూర్తికావస్తున్నా బదిలీలకు గురైన ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో జీతాలు చెల్లించక పోవడాన్ని నిరసిస్తూ యుటిఎఫ్ కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాధికారి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె ఏ ఉమ మహేశ్వరరావు మాట్లాడుతూ జూన్ 12 నాటికి బదిలీలు, జూన్ 25నాటికి వివిధ క్యాడర్ల ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తయినా, క్యాడర్ స్ట్రెంత్ అప్డేట్ చేస్తున్నామనే పేరుతో ఇంతవరకు జీతాలు చెల్లించకపోవడం పట్ల ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు మాట్లాడుతూ 12 వందల మందికి గత రెండు నెలలుగా వేతనాలు రాకా అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉపాధ్యాయుల విధులపై డిజిటల్ టెక్నాలజీతో పరిశీలిస్తున్న విద్యాశాఖ రాష్ట్ర ఉన్నతాధికారి మరి ఉపాధ్యాయుల పెండిగ్ వేతనాలు చెల్లించడానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్య ధోరణి విడనాడి వేతనాలు చెల్లించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.కానకరావు మాట్లాడుతూ బదిలీల ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించామని చెప్పిన విద్యాశాఖ, జీతాలు సకాలంలో చెల్లించడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. జీతాల మీదే ఆధారపడే ఉపాధ్యాయులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయడం తగదని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు ఎన్ ప్రభకరావు, సహాధ్యక్షురాలు జె. జాన్సి, జిల్లా కార్యదర్శి లు,ఎన్ వెంకటేశ్వరావు, అబ్దుల్ హబిబ్, టి.గంగరాజు, టి.నాగేశ్వరరావు, జిల్లా ఆడిట్ కన్వీనర్, ఎల్ నరేంద్ర,సీనియర్ నాయకులు టి వి.రఘు కాంత్,మండల శాఖల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం విద్యాశాఖ సహాయ సంచాలకులు అజీజ్ కు వినతి పత్రం అందజేశారు.



నిరసన చేస్తున్న ఉపాధ్యాయులు

## 'ఆడుదాం ఆంధ్ర' క్రీడలు ప్రారంభం

**ప్రజాశక్తి-గన్నవరం :** ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబందించి అక్టోబర్ నుండి పోటీలు అన్ని గ్రామ సచివాలయాలలో ప్రారం బమవుతాయని గన్నవరం నియోజక వర్గ క్రీడల అభివద్ధి అధికారి ధనియాల నాగరాజు శుక్రవారం పత్రికలకు తెలిపారు. అక్టోబర్ 2వ తేదీనుండి10వ తేదీ వరకు సచివాలయ స్థాయి అలాగే 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు మండల స్థాయి 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయి, 27వ తేదీ నుండి 28వ తేదీ వరకు జిల్లా స్థాయి నవంబర్ 01నుండి 7వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి పోటీలు విశాఖపట్నం లో జరుగుతాయని నాగరాజు తెలిపారు. కాగా గెలుపొందిన విజేతలకు నవంబర్ 8వ తేదీ న బహుమతి ప్రధానం జరుగుతుందని వివరించారు. మండల క్రీడలు నియోజకవర్గ మరియు జిల్లా క్రీడలు ఆయా కేంద్రాలలో జరుగుతాయని నాగరాజు తెలిపారు.

## 6న మెగా జాబ్‌మేళా

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ (ఏ పి ఎస్ ఎస్ డి సి) అధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పలనకు ఈ నెల 6 వ తేదీన స్థానిక ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎస్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళాలో ఎస్ట్రానిక్స్, హెటురో ల్యాబ్స్, ముత్తూత్ ఫైనన్స్, ప్రొఫిట్ షఉ కంపెనీ, అపోలో టైర్స్, మోహన్ స్పిన్ టెక్స్, ఫిన్ కేర్ స్మాల్ ఫైనాన్స్, టెక్నో టాస్క్ సొల్యూషన్స్, గోల్డ్ ప్రిన్స్, సుధ గోల్డ్ కవరింగ్ వర్క్స్, మహీంద్ర హోమ్ ఫైనాన్స్, అపోలో లిమిటెడ్, మిత్ర అటో ఏజెన్సీస్ లిమిటెడ్, ఇంటిగ్రేటెడ్ పవర్ సొల్యూషన్స్ వంటి 13 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. ఉద్యోగాలకు 7 వ తరగతి నుండి 10 వ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ ఫార్మసీ, బిటెక్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులన్నారు. సుమారు రూ 9 వేలు నుండి రూ 30 వేల వరకు వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. అభ్యర్థులను మచిలీపట్నంలో నిర్వహించే ఇంటర్వ్యూలలో ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు ఎస్ శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి, అర్హతలు గల అభ్యర్థులు ముందుగా www.apssdc.in వెబ్సైట్ లో తమ పూర్తి వివరాలు రిజిస్టర్ చేసుకుని మెగా జాబ్ మేళాకు రిజ్యూములు లేదా బయోడేటా ఫారములతో పాటు ఆధార్, సర్టిఫికెట్లు కాపిలతో 6 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు కెడిసిసి బ్యాంక్ ఎదురుగా ఉన్న ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలలో పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు 99664 89796, 94404 440331 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# బిజెపి విధానాల వల్లే మత ఘర్షణలు

- **మణిపూర్‌లో శాంతి కోరుతూ ర్యాలీ, రౌండ్‌టేబుల్**



హనుమాన్ జంక్షన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


పామర్రులో రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

**ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్ జంక్షన్) :** హర్యానాలో జరిగిన మత దాడులకు వ్యతిరేకంగా శుక్రవారం హనుమాన్ జంక్షన్ లో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి నల్ల ఆంజనేయులు మాట్లాడుతూ భారతదేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మత ఘర్షణలు బాగా పెరిగాయన్నారు. మణిపూర్‌లో జరిగిన ఆకృత్యాలను దేశమంతా చూశాయని, మణిపురంలో శాంతిని నెలకొల్పాలని ర్యాలీలు బహిరంగ సభలో చేపట్టిన ప్రభుత్వానికి కనీసం కనికరం లేకుండా ఈ విషయాన్ని కనీసం ఖండన కూడా చేయకుండా పార్లమెంటులో ప్రతిపక్షాలు పెట్టినటువంటి అవిశ్వాస తీర్మానం పై కూడా చర్చి జరగకుండా చేయడం దారుణమన్నారు. అదే విధంగా ఈ రోజున హర్యానాలో ముస్లిం ప్రార్థన మందిరాలపై దాడిని అక్కడ జరుగుతున్న మైనార్టీలకు పై దాడిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రెండు రాష్ట్రాల్లో శాంతిని నెలకొల్పాలని, దీనికి కారణమైన వారిని శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కార్యదర్శి తోట సాంబశివరావు వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కోరం రవికుమార్ బిల్డింగ్ మండల అధ్యక్షుడు చింతా వీర రాఘవయ్య కోశాధికారి నాగేశ్వరరావు నోచర్ల నాగేశ్వరావు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు కెవిపిఎస్ నాయకులు కొత్తూరు కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

### మణిపూర్ ఘటనలపై బిజెపి పైశాచిక ఆనందం
### రౌండ్ టేబుల్‌లో ప్రజాసంఘాల నాయకులు

**ప్రజాశక్తి-పామర్రు :** మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి తెగల ప్రజలపై, మహిళలపై జరుపుతున్న బిజెపి పాలకవర్గ రాక్షస దాడులను ఆపాలని కోరుతూ, కెవిపిఎస్. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ముళ్ళపూడి విల్సన్ అధ్యక్షతన పామర్రు సిఐటియు కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్ పాల్గొన్నారు. ఈసందరభంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మణిపూర్లో మెయితీ తెగను రెచ్చగొట్టి అమాయక నాగ-కుకి తెగలకు చెందిన ఆదివాసి గ్రామాలను తగలబెట్టి, మహిళలను నగ్నంగా తిప్పుతూ పైశాచిక ఆనందం పొందుతోందన్నారు. ఎలక్షన్ల సమీపంలో దేశంలో ఏదో ఒక అలజడి ప్రారంభించి లబ్ధి పొందాలనే నిర్ణయంలో భాగమే మణిపూర్లో అల్లర్లకు ఆజ్యం పోసిందని అన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఓ గంగాధర్ ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆర్ఎస్ఎస్ అడుగుజాడలలో బిజెపి వారి ఎజెండాను అమలు పరచడానికి ఎన్నికల సమీపంలో ఇలాంటి అలజడులను రేపటం ఆనవాయితీగా మారిందన్నారు. రామ జన్మభూమి, ఆర్టికల్ 370 రద్దు, ఒకే దేశం, ఒకే భాష, ఒకే సాంస్కృతి, పేరుతో ప్రజలను గందరగోళంలో పడేసి తమ పబ్బం గడుపుకుంటుందని, కేంద్ర ప్రభుత్వ దుర్మార్గపు చర్యలను కార్మిక, కర్షక, ఉద్యోగ సంఘాలు ప్రజలలో విస్తతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వి పెద్దబాబు, ఐ రాజు, కొల్లాబత్తుల సల్మాన్ రాజు, కే లక్షణ. భాను ప్రసాద్, కోటేశ్వరరావు, డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ముప్పు

**ప్రజాశక్తి-చల్లపల్లి :** దేశంలో బీజేపీ పాలనతో మత సామరస్యానికి ముప్పువాటిల్లిందని వామపక్ష నేతలు ఆరోపించారు.శుక్రవారం చల్లపల్లిలోప్రధాన కూడలిలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాతు మణిపూర్ మంటలు ఆరకముందే హర్యానాలో చిచ్చు పెట్టారు అని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నికల్లో గెలుపు ధ్యేయంగాదేశంలో బీజేపీ మతోన్మాదం రేపుతోందని విమర్సించారు. బీజేపీని ఓడించకపోతే దేశాన్ని రావణకాష్టం చేస్తోందని ఆందోళన వ్యక్తపరిచారు. మణిపూర్ మారణకాండ కొనసాగుతున్న దశలోనే హర్యానాలో మసీదుపైకి మతోన్మాదులు ర్యాలీగా వెళ్లి ఇమామ్ సహా ఆరుగురిని హతమార్చిన ఘటనకు పాల్పడ్డారన్నారు.. ప్రతి భారతీయుడు బీజేపీ కుట్రలు గమనించి దేశ సమైక్యత, సమగ్రత, లౌకికతత్వం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం కాపాడుకునేందుకు వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.బీజేపీ మతోన్మాదం నశించాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి యాద్దనపూడి మధు, జిల్లా నాయకులు వాకా రామచంద్ర రావు, మండల నాయకులు మహమ్మద్ కరీముల్లా, సీనియర్ నాయకులు వి. వసంతరావు,సిపిఐ (ఎంఎల్ )జనార్ధన్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మోర్ల రాంబాబు, టిడిపి నాయకులు షేక్ నబీ గౌరీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీర్ రిజ్వాన్, కాంగ్రెస్ నాయకులు కొండవీటి భాస్కరరావు ముస్లిం నాయకులు పటాన్ కరీముల్లా ఖాన్, ఎంపీటీసీ సభ్యులు షేక్ కమల్ మదర్సా అధ్యక్షులు షేక్ సుభాని పాల్గొన్నారు.


హింసపై మహిళాల పోరు యాత్ర పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

## 'హింసపై మహిళల పోరుయాత్ర' పోస్టర్ ఆవిష్కరణ

**పెనమలూరు :** ఈనెల నెల 8వ తేదీన జింఖానా గ్రౌండ్లో లో జరిగే హింసపై మహిళాల పోరు యాత్ర బహిరంగ సభలో మహిళలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పెనమలూరు మండల ఐద్వా మహిళా సంఘ ఆధ్వర్యంలో పోరంకిలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంటింటి కరపత్రాలు పంచి ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో పెనమలూరు మండలం ఐద్వా కార్యదర్శి. పుసులూరి పాతళ లక్ష్మి, మహిళా సంఘం నాయకురాలు సిహెచ్ భవాని, వి. రమణమ్మ., లావణ్య, గంగ, లక్ష్మి, రవణమ్మ, అరుణ, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 9న జాతీయ లోక్‌అదాలత్

- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక**

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** వచ్చే సెప్టెంబర్ నెల 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ గౌరవ అరుణ సారిక ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు వచ్చే సెప్టెంబరు 9వ తేదీన పూర్వపు వుమ్మడి కష్ణాజిల్లాలోని అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని వారు వివరించారు.ఈ లోక్ అదాలత్ లో సివిల్, కాంపౌండబుల్ క్రిమినల్, ఎక్సైజ్ కేసులు తదితర అన్ని రకాల కేసులను పరిష్కరిస్తామన్నారు.


ఆర్ఓ ప్లాంట్ సామాగ్రి అందిస్తున్న నాయకులు

## ఆర్‌ఓ ప్లాంట్‌కు వంశీ రూ.5 లక్షల విరాళం

**ప్రజాశక్తి-గన్నవరం :** పది సంవత్సరాలుగా గ్రామంలో ఆర్ఓ ప్లాంటు కోసం ఎదురుచూస్తున్న కొత్తగూడెం గ్రామ ప్రజల చిరకాల కోరిక తీర్చేందుకు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ముందుకొచ్చారు. తన సొంత నిధులు 5 లక్షల రూపాయలతో ప్లాంట్ మెటీరియల్ మొత్తం తెప్పించి ఎంపీపీ అనగాని రవి చేతుల మీదుగా పంచాయతీ సర్పంచికి శుక్రవారం అందజేశారు. ఈ గ్రామంలో నాలుగు వేల జనాభా ఉంది. అందరూ పేద వర్గాలే. మెట్ట ప్రాంతం కావడంతో బోర్లలోని నీటిని తాగుతూ జనం జీవనం సాగిస్తున్నారు. అయితే నీటిలో ఉప్పదనం ఉండడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతూ వస్తున్నాయని ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని కొన్నేళ్లుగా గ్రామస్తులు అధికారులను కోరుతూనే ఉన్నారు. ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసి శుద్ధి చేసిన మంచి నీటిని ప్రజలకు తక్కువ ధరకు అందించాలని ఆ గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి గ్రామ ప్రజాప్రతినిధులు పెద్దలు మహిళలు కోరారు. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తన సొంత నిధులు 5 లక్షల రూపాయలు వ్యయం చేసి గ్రామంలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కొద్దిరోజుల్లో ప్లాంట్ ను గ్రామస్తులకు అంకితం చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# బదిలీలు చేసి జీతాలు మరిచిన ప్రభుత్వం

## యుటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయుల నిరసన

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** జూన్ 12 నాటికి బదిలీల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేశామని గొప్పలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం ,బదిలీలు ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులకి రెండు నెలలు పూర్తికావస్తున్న ఇంతవరకు జీతాలు చెల్లించకపోవటానికి తీవ్రంగా ఖండిస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు చెప్పారు . రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంల వద్ద ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ నిరసన కార్యక్రమాలు జరిగాయి. రాష్ట్ర సంఘం పిలుపు లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముందు శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేశారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేసవి సెలవులు పూర్తిగా లోపు బదిలీలు రాష్ట్ర విద్యాశాఖ చేసిందని, దాని తదుపరి రేషనలైజేషన్ అయిన వారికి ప్రమోషన్ పొందిన వారికి ,అలాగే క్యాడర్ స్ట్రెంత్ ని అప్డేట్ చేయికపోవటం వల్ల జీతాలు పొందలేని అన్నారు. ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించడంలో రాష్ట్ర విద్యాశాఖ వైఫల్యం చెందిందని విమర్శించారు. జీతాల మీద మాత్రమే ఆధారపడ్డ ఉపాధ్యాయులకు పట్ల ఇలా వ్యవహరించడాన్ని యుటిఎఫ్ రాష్ట్ర సంఘం తీవ్రంగా ఖండిస్తుందని తెలియజేశారు. గత నెల 13న అన్ని డి ఈ ఓ కార్యాలయాల వద్ద జీతాల సమస్యను పరిష్కరించాలని చెప్పి ధర్నా చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల తీవ్ర నిరసన తెలియజేశారు. ఎంత అప్డేట్ కాలేదని ఫైనాన్స్ అనుమతి లేదని రకరకాల కారణాలు విద్యాశాఖ చెప్పటాన్ని వ్యతిరేకిస్తున్నామని, బదిలీలకు ముందే ఇలాంటి ఇబ్బందికర పరిస్థితులు అన్నింటిని సరిచేసే వైపు ఎందుకు దష్టి మళ్లించలేదో విద్యాశాఖ అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఉపాధ్యాయుల జీతాలు ఈ నెలలో జీతాలు చెల్లించడానికి తగు చర్యలు తీసుకోకపోతే ఆగస్టు నెలలోనే రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం ముట్టడి పిలుపు ఇవ్వటానికి కూడా వెనకాడబోమని ,ఆ పరిస్థితి రాకముందే ఉపాధ్యాయుల యొక్క జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు .యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్ మాట్లాడుతూ బదిలీల సందర్భంగా రకరకాల గ్రీవెన్స్ వస్తే వాటిని ఇప్పటికీ పరిష్కరించలేదని అలాంటి ఉపాధ్యాయుల జీతాలు కూడా చెల్లించలేదని ,ఇంత నిర్లక్ష్యంగా విద్యాశాఖ వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు .పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు జీతాలు ద్వారా ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయ ప్రమోషన్ పొందిన వారి జీతాలతో పాటు ఆయా మండలాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ జీతాల్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమం సందర్భంగా హాజరైన ఉపాధ్యాయులందరూ మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఆర్ జిల్లా శాఖ సహాధ్యక్షులు కష్టయ్య, కోశాధికారి, ఎం వెంకటేశ్వర రావు,జిల్లా కార్యదర్శులు రెడ్ స్టార్, రత్నాకమల్, పులి శ్రీనివాసరావు, ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు.




# సమస్యలపై లేబర్ కమిషనర్‌కు వినతి

**ప్రజాశక్తి - విజయవాడ :** విద్యుత్ ఉద్యోగులు కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎన్.టి.ఆర్ జిల్లా కమిషనర్ ఆఫ్ లేబర్‌కు విజయవాడ సర్కిల్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో సి.ఐ.టి.యు ఎన్.టి.ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి.హెచ్ శ్రీనివాస్, స్ట్రగుల్ కమిటీ నాయకులు ఎల్.రాజు,వి.బి.కోటేశ్వరరావు, ఎన్.కిరణ్, శ్రీనివాస్,మణికంఠ, ప్రసాద్, ఫైజుల్లా, దేవేంద్ర పాల్గొన్నారు. విద్యుత్ ఉద్యోగులకు 45 శాతం ఫిట్మెంట్‌తో వేతనసవరణ చేయాలని, కాంట్రాక్టు కార్మికులందరిని రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఈ.పి.ఎఫ్ ఉద్యోగులందరికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వినతిపత్రంలో కోరారు. కార్మికులందరికీ అపరిమిత వైద్య సౌకర్యం కల్పించాలని, అడ్డగోలు నిభందనలు సడలించి కారుణ్య నియామకాలు జరపాలని కోరారు.



# 12న కవయిత్రుల సమ్మేళనం

**ప్రజాశక్తి-విజయవాడ :** నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం (నరసం) 6వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఆగస్టు 12న శతాధిక కవయిత్రుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ తెలిపారు. విజయవాడలోని కష్ణా జిల్లా రచయితల సంఘం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యక్రమ వివరాలతో కూడిన పోస్టర్, కరపత్రాన్ని శుక్రవారం నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శతాధిక కవి సమ్మేళనానికి వనితావనం – కవితా సౌరభం అని నామకరణం చేశామన్నారు. ఈ సమావేశంలో కష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి జి.వి.పూర్ణచంద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషకు ఆద్యుడు చిన్నయ సూరి : విజయబాబు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** తెలుగు భాషకు దిక్సూచి, ఆరాధ్యుడు చిన్నయ సూరి అని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి. విజయబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, పరవస్తు చిన్నయసూరి పీఠం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో పరవస్తు చిన్నయసూరి కాంశ్య విగ్రహావిష్కరణ చిన్నయ్య సూరి సాహితీ పీఠం అధ్యక్ష కార్యదర్శులు టి శోభనాద్రి, ఎస్వీ. శేషగిరిరావుల నేతృత్వంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి. విజయబాబు, తూర్పు, పశ్చిమ శాసనసభ్యులు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మొదటిపేజీ తరువాయి



డిఆర్‌ఒకు వినతిపత్రం అందిస్తున్న యూనియన్ నేతలు

# పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయండి

పేరుతో కార్మికుల వద్ద అక్రమంగా వేలాది రూపాయలు వసూలు చేయడాన్ని నిలిపివేయాలని కోరారు. ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్, సబ్బులు, చెప్పులు, యూనిఫాం, కొబ్బరినూనె ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడలో జరిగిన ధర్నాలో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్, యూనియన్ జిల్లా నాయకులు వీరమ్మ, లక్ష్మయ్య, అయ్యప్ప, ప్రశాంతి, కనకదుర్గ, నాగరాజు, సిఐటియు నాయకులు పి.వెంకటేశ్వరరావు, వి.యేసోబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిఆర్ఒ కె.మోహన్‌కుమార్‌కు నేతలు వినతిపత్రం అందజేశారు. మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షురాలు ఎర్రంశెట్టి రమాదేవి, జిల్లా కమిటీ సభ్యులు ఏ.ధనలక్ష్మి, ఎం.ప్రభు శేఖర్, కె.నాగరాజు, కె.ప్రసాద్, వెంకటేశ్వరరావు, కె.సురేష్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్.రాజేష్, సిఐటియు నాయకులు కరీముల్లా, తాతబ్బాయి, ఎన్.గంగాధర్, పంచల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మాతృ వందనం కోసం నిరీక్షణ

పథకం నియమ నిబంధనలకు లోబడి ఉంటే భార్యాభర్తల ఆధార్ కార్డు, ఫోన్ నంబర్లను తీసుకుంటారు. వారి వివరాలను సంబంధిత వెబ్‌సైట్లో అప్‌లోడ్ చేస్తే దగ్గర్లోని పిహెచ్‌సి డాక్టర్ లాగిన్‌కు వెళ్లాయి. పిహెచ్‌సి డాక్టర్ ధృవీకరించిన తర్వాత పిఎంఎంవివై వెబ్‌సైట్లో నమోదు చేస్తారు. మార్చి నుంచి జులై వరకు ఉమ్మడి కృష్ణాజిల్లాలో 4,500 మంది గర్భిణులను వైద్య ఆరోగ్యశాఖ గుర్తించింది. వెబ్‌సైట్ నిలిచిపోవడంతో వారి వివరాలను ఆన్‌లైన్లో నమోదు చేయడానికి అవకాశం లేకుండా పోయింది.

**వేలాది మంది ఎదురుచూపు**

పిఎంఎంవివై వెబ్‌సైట్లో నమోదైన గర్భిణులకు విడతల వారీగా సాయం జమ అవ్వాలి. తొలి విడతగా గర్భిణి ఖాతాలో రూ.1,000, ఆ తర్వాత ఆరు నెలలకు పరీక్షలు చేయించుకున్న అనంతరం రెండోసారి రూ.2 వేలు, కాన్పు అనంతరం బిడ్డకు టీకాలు వేయించిన 14 వారాల్లో మిగిలిన రూ.2 వేలు వెరసి రూ.5 వేలు ఖాతాలో జమ చేస్తారు. ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవమైతే జననీ సురక్ష యోజనలో భాగంగా అదనంగా మరో రూ.1,000 అందుతాయి. గర్భిణులు, బాలింతల పౌష్టికాహారం, పసిపిల్లల ఖర్చులకు ఈ నగదు ఉపయోగపడుతోంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు నెలకు సగటున 1500 మంది చొప్పున 4,500 గర్భిణులను ఈ పథకానికి అర్హులుగా గుర్తించారు. అయితే వెబ్‌సైట్ నిలిచిపోవడంతో వీరి వివరాలను అప్‌లోడ్ చేసేందుకు అవకాశం లేకుండా పోయింది. గర్భిణీలు, బాలింతలు నాలుగు నెలలుగా ఈ పథకం లబ్ధికోసం ఎదురుచూడాల్సి వస్తోంది.

# రాజధానిలో ఇళ్లకు బ్రేక్...లబ్ధిదారుల్లో అయోమయం

వాయిదా వేసింది. వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇళ్ల నిర్మాణం జరపాలని ప్రయత్నించినా చివరి దశలో వాయిదా పడటాన్ని జీర్ణించుకోలేని ప్రభుత్వ పెద్దలు...తొలుత రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఇళ్ల నిర్మాణం చేపట్టి ఆ తర్వాత కేంద్రం నుంచి తీసుకోవచ్చనే ధీమాతో గతనెల 24న శంకుస్థాపనకు పూనుకున్నారు. మంగళగిరి మండలం కృష్ణాయపాలెంలో ఇళ్ల నిర్మాణానికి సిఎం జగన్ శంకుస్థాపన చేశారు. కోర్టు నుంచి తమకు సానుకూల తీర్పు వస్తుందని ప్రభుత్వం భావించింది. అయితే పరిస్థితి తారుమారైంది. ఇళ్ల నిర్మాణంపై హైకోర్టు స్టే ఇవ్వడంతో వ్యవహారం మళ్లీ మొదటికొచ్చింది.

అంతేగాక రాజధానిలోని ఆర్-5 జోన్లో దాదాపు 70 శాతం మంది లబ్ధిదారులు ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే మూడో ఆప్షన్‌కు మొగ్గుచూపారు. ప్రభుత్వం నిర్దేశించిన సొమ్ముకు ఇళ్ల నిర్మాణం సాధ్యం కాదని, పునాదులకే ఎక్కువ ఖర్చవుతుందని భావించిన లబ్ధిదారులు మూడో ఆప్షన్ వైపు ఆసక్తి చూపారు. దీంతో ప్రభుత్వమే షేర్ వాల్ టెక్నాలజీతో గరిష్ఠంగా ఆరునెలల్లో ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తామని ప్రకటించింది. కృష్ణాయపాలెంలో మూడు నమూనా ఇళ్లను అధికారులు మూడు రోజుల్లో నిర్మించి ముఖ్యమంత్రికి చూపారు. సిఎం ఈ ఇళ్లను లబ్ధిదారులకు గతనెల 24న పంపిణీ చేశారు. ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇస్తుందని గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన లబ్ధిదారులకు భావిస్తుండగా, గురువారం వచ్చిన హైకోర్టు స్టే ఉత్తర్వులతో తీవ్ర నిరాశకు గురయ్యారు. అయితే హైకోర్టు స్టే ఉత్తర్వులపై తాము సుప్రీంకోర్టుకు వెళతామని ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. మరోవైపు ఆర్-5 జోన్లో స్థలాల పంపిణీ, ఇళ్ల నిర్మాణం వద్దని కొన్నేళ్లుగా పోరాడుతున్న రాజధాని రైతులు హైకోర్టు స్టే ఉత్తర్వులతో సంబరాలు చేసుకున్నారు. తమ పోరాటం ఫలించిందని వారు గురువారం రాజధాని గ్రామాల్లో బాణా సంచా కాల్చా రు. మానవ హారంగా ఏర్పడి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. మిఠాయిలు పంచుకుని హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

# వెంకట కృష్ణారావు స్మారక పురస్కారం అందజేత



లక్ష్మీకాంతం దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఉమ్మడి కృష్ణా జిల్లాలో జిల్లా కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్న సందర్భంలో బి లక్ష్మీకాంతం జిల్లాను అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో నిలిపారని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ కొనియాడారు. మాజీ మంత్రి కీర్తిశేషులు మండలి వెంకటకృష్ణారావు 98 వ జయంతి వేడుకలు అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో గాంధీ క్షేత్ర కమిటీ మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కష్ణాజిల్లా పూర్వపు కలెక్టర్ బాలయ్యానాయుడు లక్ష్మీకాంతంకు మండలి వెంకటకష్ణారావు స్మారక పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఎంతమంది కలెక్టర్లు పనిచేశారని, డాక్టర్ బి లక్ష్మీకాంతం తన పరిపాలనలో అనేక కొత్త పోకడలను తీసుకువచ్చారన్నారు. ఏ ప్రాంతమైన అభివద్ధి చెందాలంటే అక్కడ రాజకీయ నాయకుల కంటే అధికారుల పాత్ర చాలా కీలకమైనది అన్నారు. అటువంటి గొప్ప పాత్రను పోషించిన లక్ష్మీకాంతం జిల్లా వాసుల హదయాల్లో చిరస్థాయిగా ఉండిపోతారన్నారు. అటువంటి గొప్ప అధికారికి తన తండ్రి పేరిట స్మారక పురస్కారం అందజేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని బుద్ధ ప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో మండలి స్మారక పురస్కార అవార్డు గ్రహీత బి. లక్ష్మీకాంతం మాట్లాడుతూ మహోన్నత వ్యక్తి మండలి వెంకటకష్ణారావు అని కొనియాడారు. శ్రీకష్ణుడు ద్వారకను నిర్మించినట్టుగా 1977 ఉప్పెనతో కాక వికలమైన దివిసీమను పునర్ నిర్మించిన మండలి వెంకట కష్ణారావు మహోన్నతుడని లక్ష్మీకాంతం తెలిపారు. దివిసీమ గాంధీగా పేరొందిన మాజీ మంత్రి వెంకట కష్ణారావు అనేక శాఖలలో జవాబుదారీ తనతో పనిచేశారని, తెలుగు భాషాభివద్ధికి విశేష కషి చేశారన్నారు. భాషా సంస్కతులను కాపాడేందుకు ఆయన చేసిన కషి అద్వితీయమన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ తేజోమూర్తుల వెంకటేశ్వరరావు మండలి వెంకటకష్ణారావు జీవితం మీద రచించిన ఇంద్రధనస్సు పద్య కావ్యాన్ని డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ ఆవిష్కరించారు. తొలుత రాజీవ్ సెంటర్లోని మండలి వెంకట కష్ణారావు విగ్రహానికి లక్ష్మీకాంతం దంపతులు పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షుడు జరిగిని కార్యక్రమంలో బుద్ధ ప్రసాద్ సతీమణి విజయలక్ష్మి, డాక్టర్ శ్యామలానంద ప్రసాద్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకట్ రామ్, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి అప్రజాస్వామికం : టిడిపి

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** చంద్రబాబు కాన్వాయ్ పై రాళ్ల దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర, టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు లు డిమాండ్ చేశారు. చంద్రబాబు కాన్వాయ్ పై రాళ్ల దాడిని వారు తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. దాడిని నిరసిస్తూ శుక్రవారం బస్టాండ్ సెంటర్ లోని ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అస్తవ్యస్తంగా తయారైన రాయలసీమ ప్రాజెక్టుల్లో ప్రభుత్వ తప్పులు ఎత్తు చూపుతున్నారనే అక్కసుతో దాడులకు పాల్పడుతున్న వైసిపి టిడిపి నేతలను రెచ్చగొట్టేలా, వైసీపీ శ్రేణులను ప్రేరేపించడం దుర్మార్గమన్నారు. దాడులకు పాల్పడిన వైసీపీ మూకలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం వి బాబా ప్రసాద్,ఇలియాస్ పాషా పాల్గొన్నారు.

## రేపు రెగ్యులర్ మెడికల్ క్యాంప్ : కన్వీనర్


**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** జి బి ఆర్ ఫౌండే షన్, ప్రజారోగ్య వేదిక,పెనుబోతు వెంకటేశ్వరావు స్మారక రెగ్యులర్ మెడికల్ క్యాంపు ఆదివారం స్థానిక జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రంలో ఉదయం 6 గంటల నుండి పది గంటలు వరకు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ పి నాగయ్య ప్రకటనలో తెలిపారు. ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాలం శివన్నరాయణ ఆధ్వర్యంలో జరిగే ఈ క్యాంప్ లో ప్రముఖ వైద్యులు డి ఆర్ కె ప్రసాద్,పి.సురేష్ చంద్ర రెడ్డి, రావి శ్రీనివాసరావు, కుప్పా.రామశాస్త్రి,పద్మావతి, శంకర నంద్,కె.మానస దేవి,లు పాల్గొంటారని ఈ క్యాంపులో బిపి,సుగర్, మూర్ఛ,పక్ష వాతం,వ్యాధులకు మాత్రమే చూడటం జరుగుతుందన్నారు. ముందుగానే పరీక్షలు చేయించుకుని రిపోర్టులతో రావాలన్నారు. రెండు నెలలకు సరిపడా మందులను రెండు వందలకే అందిస్తామన్నారు.

## చిన్నారి వైద్యానికి సాయం

**ప్రజాశక్తి-విజయవాడ :** కంటికి సంబంధించిన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారి కుటుంబానికి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా రూ. లక్ష చెక్కును ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే మల్లాది విష్ణు, జిల్లా జాయింట్‌కలెక్టర్ డాక్టర్ పి సంపత్‌కుమార్‌ను సిఎం ఆదేశించడంతో జాయింట్‌కలెక్టర్ కార్యాలయంలో వారి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. విజయవాడ నగరంలోని మధురానగర్లో నివాసం ఉంటున్న కల్లగుంట శ్యామలాదేవి, ఆమె భర్త శ్రీనివాసరావు నిరుపేద కుటుంబానికి చెందినవారు. వారికి 14 నెలలపాప జ్ఞానవిక కంటి క్యాన్సర్‌తో బాధపడుతోంది. ఏ కన్వెన్షన్ హాల్లో ఆప్కాబ్ వజ్రోత్సవ వేడుకలకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని కలసి తమ గోడును చెప్పుకోగా తక్షణమే లక్ష రూపాయల ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు.

# ఘనంగా మండలి వెంకట కృష్ణారావు జయంతి

**ప్రజాశక్తి-ఘంటసాల :** దివిసీమ అభివద్ధి ప్రదాత గాంధేయవాది, స్వర్గీయ మండలి వెంకటకష్ణారావు 98వ జయంతి వేడుకలు ఘంటసాల మండలం శ్రీకాకుళంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత నాయకులు మరియు శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న) ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాడికొండ చిన్న మాట్లాడుతూ దివిసీమ అభివద్ధి ప్రదాత మండలి వెంకటకష్ణారావు ఆయన దివిసీమ ప్రజల కోసం, రైతుల కోసం ఆయన ఎనలేని కషి చేశారని కొనియాడారు. 1977 దివిసీమ ఉప్పెన తర్వాత ప్రజలకు, దివి ప్రాంతానికి ఆయన చేసిన సేవలు బంగారు అక్షరాలతో లిఖించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాసం రామకష్ణ, ఆత్కురి నాగరాజు, తిరుమలశెట్టి రాంబాబు, మల్లికార్జునరావు, నవతా రాంబాబు, కటారి తాతయ్యా, సొంసెట్టి శివాజీ, కొండవీటి శ్రీను, రావూరి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** దివిసీమ అభివద్ధి ప్రదాత గాంధేయవాది, స్వర్గీయ మండలి వెంకటకష్ణారావు 98వ జయంతి వేడుకలు కోడూరులో



ఘంటసాలలో...

ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కోడూరు మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దివిసీమ అభివద్ధి ప్రదాత మండలి వెంకట కష్ణారావు అని దివిసీమ ప్రజల కోసం, రైతుల కోసం ఆయన ఎనలేని కషి చేశారని కొనియాడారు.అనంతరం మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కొప్పనాతి సత్యనారాయణ, దేవన బోయిన వెంకటేశ్వరావు, అద్దంకి పాండురంగారావు, బొలిశెట్టి విట్టల్ రావు, బడే పిచ్చయ్య, పూత బోయిన శ్రీనివాసరావు, కొక్కిలిగడ్డ సముద్రాలు, బెల్లంకొండ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ

**ప్రజాశక్తి- మచిలీపట్నంరూరల్:** మచిలీపట్నం మండలం ఎన్ గొల్లపాలెంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రాల్లో వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేస్తున్న మాజీ సర్పంచ్ మట్టా మోహన్ నాంచారయ్య అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీలకు వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం గురించి వివరించి, పౌష్టిక ఆహారం యొక్క ఆవశ్యకత గురించి వారికి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు నాంచారమ్మ , శశికళ , మహిళ పోలీస్ అనుపమ, హెల్త్ అసిస్టెంట్ రమ్య ,ఎఎన్ఎమ్ విజయలక్ష్మి , పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మొవ్వ :** గ్రామాలలోని గర్భిణీలు బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటూ, రక్తహీనత తొలగించుకోవడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని, వైయస్సార్ సంపూర్ణ పోషణను సక్రమంగా వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని మొవ్వ జడ్పిటిసి రాజులపాటి పార్వతి పిలుపునిచ్చారు. ఆమె సర్పంచ్ నాగనబోయిన సునీల్ కుమార్‌తో కలిసి అయ్యంకి అంగన్వాడీ కేంద్రంలో తల్లి బాల వారోత్సవాలను నిర్వహించి అనంతరం గర్భిణీలకు బాలింతలకు వైయస్సార్ సంపూర్ణ పోషణ బ్యాగులనుపంపిణీ చేశారు.నిడుమోలు, పాలంకిపాడు, కోసూరు, పెదముత్తేవి, కాజ, చినముత్తేవి తదితర అంగన్వాడి కేంద్రాలలో జరిగిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని సూపర్వైజర్స్ అబ్దుల్ సలీ మున్నీసా, ఏఎస్ కళ్యాణిలు పర్యవేక్షించారు. **ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ :** స్థానిక 25 వ డివిజన్, సర్కిల్ పేట 2 అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భవతులు, బాలింతలకు జిల్లా మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కింద టేక్ హోమ్ రేషన్ కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ గ్లోరీ మాట్లాడుతూ పిల్లలకు క్రమం తప్పకుండా తల్లిపాలు ఇవ్వడాన్ని నొక్కి చెప్పడానికి ప్రతి సంవత్సరం ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. తల్లిపాల వారోత్సవం ఆగష్టు 1న ప్రారంభమై ఆగష్టు 7 వ తేదీతో ముగియనుందని తెలిపారు. శిశువు యొక్క ఆరోగ్యకరమైన ఎదుగుదల, అభివద్ధికి తల్లిపాలు చాలా కీలకమని చెప్పారు. నవజాత శిశువులకు తల్లిపాలు ఉత్తమ ఆహారమని, పిల్లల వ్యాధులను నివారించడంలో సహాయపడే ప్రతిరోధ ్కాలను కలిగి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ కొలుసు విజయ గంగ, ఇన్చార్జి కొలుసు హరిబాబు, వార్డు కన్వీనర్ కొత్తపల్లి నాగేంద్ర రావు, మహిళా పోలీస్, ఏఎన్ఎం, ఆశా వర్కర్, అంగన్వాడి వర్కర్, హెల్పర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** రాష్ట్రంలో ఉన్న ప్రతి గర్భిణీ స్త్రీ, బాలింతలకు సమగ్రమైన పోషక ఆహారం అందించాలనే సంకల్పంతో అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ, బాలింతల ఇంటివద్దకే పౌష్ఠిక ఆహారం అందించే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని సర్పంచ్ లక్ష్మీ మౌనిక తెలిపారు. శుక్రవారం కేసరపల్లి గ్రామంలోని అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద లబ్ధిదారులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగరాజకుమారి, పంచాయితీ కార్యదర్శి మౌనిక, వైఎస్ఆర్ సీపీ నాయకుడు వార్డు మెంబర్ మూల్పూరు మాధవన్ , దుర్గా ప్రసాద్ , ఐసీడీఎస్ అధికారిణి పద్మావతి,అంగన్వాడీ టీచర్లు , ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## నవ సమాజ స్థాపనకు యువత పునాది వేయాలి : జడ్జి

**ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ :** యువత నమ సమాజ స్థాపనకు పునాది వేయాలని, చట్టంపై అవగాహన పెంచుకోవాలని, దేశభక్తిని పెంచే విధంగా నడుచుకోవాలని కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కేవిఆర్ కష్ణయ్య అన్నారు. స్థానిక పద్మావతీ మహిళా కళాశాలలో శుక్రవారం కృష్ణా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అధ్వర్యంలో విద్యార్థినులకు ర్యాగింగ్ చట్టాలకు సంబంధించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జె అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి కష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థినులు రాగింగ్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నేటి యువత డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారని, ఉజ్వల భవిష్యత్తు పాడు చేసుకుంటున్నారని చెప్పారు. డ్రగ్స్ వినియోగం ఎన్నో అనర్థాలకు దారితీస్తుందని వాటికి దూరంగా ఉండాలని కోరారు. సెల్ ఫోన్లకు యువత ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారని వాటి మోజులో పడి కొత్త పరిచయాలు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సి హెచ్ ముసలయ్య, రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి బి శంకర్ నాథ్, సైక్రియాటిస్ట్ ఎం సబ్రమన్నేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జిలు ఎల్ గోపీనాథ్, బుల్లి అప్పారావు, స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి వెంకట వాహిని, కె శ్రావణి పాల్గొన్నారు.



రోడ్డును పరిశీలిస్తున్న వర్ల కుమార్ రాజా

## రోడ్డు నిర్మాణం పరిశీలన

**ప్రజాశక్తి-పమిడిముక్కల :** వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరగటం లేదని, రోడ్ల పరిస్థితి మరి దారుణంగా ఉందని టిడిపి పామర్రు ఇన్చార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. శుక్రవారం ఆయన పమిడిముక్కలలోని ఇందిరమ్మ కాలనీ రోడ్లను పరిశీలించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులతో నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ పేదల పక్షాన ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో పమిడిముక్కల గ్రామ సర్పంచ్ ముళ్ళపూడి సునీత, ఉపసర్పంచ్ వెంకటేశ్వరావు పరస సిల్విబాబు, నాదెళ్ల సుబ్రహ్మణ్యం , లక్ష్మీనారాయణ, మధు, మైనేని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అమ్రిత సాయిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**ప్రజాశక్తి - కంచికచర్ల :** కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ అటానమస్ బ్యాచ్ విద్యార్థులకు శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల రెండవ అటానమస్ బ్యాచ్ 4 సంవత్సరాల ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెయన్టీయూ కాకినాడ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.వి.ఆర్. ప్రసాద రాజు గామ,గౌరవ అతిథిగా బోస్చ్ కంపెనీ సీనియర్ జనరల్ మేనేజర్ అండ్ కంట్రీ హెడ్ జాన్ రాబర్ట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల సిఇఒ కె.సాయి మనోజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఇంజినీరింగ్ విద్యను పూర్తి చేసిన విద్యార్థులందరికీ శుభాభినందనలు తెలియచేస్తూ, అందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారూ. అంతే కాకుండా మానవతా విలువలు, సామజిక బాధ్యతను కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో 2019 -2023 బ్యాచ్ కు సంబంధిచిన కాలేజీ టాపర్ సి.యస్.ఈ బ్రాంచ్ కె.మేఘన తో పాటు, ఐదుగురు బ్రాంచ్ టాపర్స్‌కు కళాశాల నుంచి గోల్డ్ మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రమేష్ బాబు, సెక్రటరీ కరెస్పాండెంట్ కె.రామ్మోహన రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి.చిరంజీవి అన్ని విభాగాల అధిపతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు , అధ్యాపకులు పాల్గొన్నారు.



## ఎపి టెన్ పిన్ బౌలింగ్ ఛాంప్‌గా సాయికుమార్

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్పిన్ బౌలింగ్ ఛాంపియన్‌షిప్ విజేతగా సాయికుమార్ తంగెళ్ళముడి నిలిచారు. టెన్పిన్ బౌలింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (టిబిఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈ నెల 1నుంచి 3వ తేదీ వరకు మహాత్మాగాంధీ రోడ్డులోని లైఫ్‌స్టైల్ భవనంలోని స్మాష్ బౌలింగ్ యాలీలో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ టెన్పిన్ బౌలింగ్ ఛాంపియన్‌షిప్-2023 ఫైనల్స్‌లో సాయికుమార్ తంగెళ్ళముడి రాష్ట్ర ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సునాయాసంగా గెలుచుకున్నారు. 2 గేమ్‌ల టోటల్ పిన్‌ఫాల్‌పై ఆడిన ఫైనల్స్‌లో టాప్ సీడ్ అబ్దుల్ ముజీబ్‌పై రెండవ స్థానంలో ఉన్న సాయికుమార్ తంగెళ్ళముడి 36 పిన్‌లకి ఆధిక్యం సాధించి రాష్ట్ర ఛాంపియన్‌షిప్-2023ని గెలుచుకున్నారు. ఏడాది పాటు జరిగిన టోర్నీల్లో బౌలర్లు సాధించిన పాయింట్ల ఆధారంగా రాష్ట్ర జట్టును ఎంపిక చేయనున్నారు. ఎంపికైన జట్టు ఈ ఏడాది సెప్టెంబర్ 25 నుండి బెంగళూరులో జరిగే 32వ జాతీయ టెన్పిన్ బౌలింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటుంది. ప్రత్యేక బహుమతుల్లో భాగంగా రెండు ట్రోఫీలను అబ్దుల్ ముజీబ్ సునాయసంగా కైవసం చేసుకున్నారు.

## మహిళల్లో నైపుణ్యతకు అమెజాన్ కెరీర్

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** సాంకేతిక రంగంలో మహిళలకు నైపుణ్యం పెంచేందుకు,అర్థవంతమైన కెరీర్ అవకాశాలను అందించేందుకు అమెజాన్ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందని సంస్థ ఇన్‌ఛార్జి కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. అమెజాన్ ఉమెన్ ఇన్ టెక్నాలజీ అనే కార్యక్రమం ద్వారా మహిళలకు వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అమెజాన్ నెట్‌వర్క్‌ను ఉపయోగించి సాంకేతిక, వృత్తిపరమైన కార్యక్రమాల ద్వారా నైపుణ్యత కలిగించేందుకు ఈకార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

## ఉత్తమ శ్రేణి బ్యాటరీతో ఒప్పో ఎ78 విడుదల

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** అగ్రగామి స్మార్ట్ పరికరాల బ్రాండ్ ఒప్పో సరికొత్తగా ఎ78 స్మార్ట్ ఫోన్‌ను నగర మార్కెట్లోకి తీసుకువచ్చామని యువతను ఎంతగానో ఆకట్టుకుంటుందని సంస్థ షోరూమ్ ప్రతినిధి ఎస్.సుబ్రహ్మణియన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈహ్యాండ్‌సెట్ ఆక్వా గ్రీన్ మిస్ట్ బ్లాక్ రెండు రంగులలో లభ్యమవుతుందని తెలిపారు. ఆగస్టు 1 నుండి బుకింగ్ ప్రారంభమయ్యాయని ఈఫోన్ రు. 17,499 ధరకు అన్ని రిటైల్ ఔట్‌లెట్లు, ఒప్పో ఈస్టోర్లలో లభ్యమవుతాయని తెలిపారు. ఈఫోన్ అత్యాధునిక సాంకేతిక టెక్నాలజీతో రూపొందించారని తెలిపారు. కేవలం 30 నిముషాల్లో 73 శాతం వరకు ఛార్జ్ అందిస్తుందన్నారు. 45 నిముషాల్లో పూర్తిగా ఛార్జి అవుతుందని అన్నారు. ఒప్పో యొక్క డైనమిక్ కంప్యూటింగ్ ఇంజన్ హై ఎండ్ పరికరాల్లో అగ్రగామిగా ఉంటుందన్నారు.

## డూండీ రాకేష్‌కు అభినందన

**పజాశక్తి - వన్‌టౌన్ :** తెలుగు వాణిజ్య విభాగం అధ్యక్షులుగా విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న డూండి రాకేష్‌ని అభినందిస్తూ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కార్యాలయంలో అభినందన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుద్దా వెంకన్న అధ్యక్షతన డూండి రాకేష్‌తో కేక్ కటింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉమ్మడి చంటి, ఈగల సాంబ, రాయన రాజా, దేవర కళ్యాణ్ బాబు, నారాయణ ,ప్రసన్న లక్ష్మి వల్లభనేని, ఈదర పూర్ణ చంద్రరావు ,ఆర్య వైశ్య నాయకులు ఆంజనేయులు, నందిపాటి నరసింహ రావు, గుప్తా, సాయిరాం, వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఆర్ చెస్ అకాడమీ చీఫ్ కోచ్

# ఫణికుమార్‌కు ఇంటర్నేషనల్ ఆర్బిటర్ హోదా



ఫణికుమార్‌ను అభినందిస్తున్న ఆర్బిటర్ కౌన్సిల్ సభ్యులు



చెస్ ఆడుతూ...

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** నగరంలోని యస్.ఆర్.ఆర్. చెస్ అకాడమి చీఫ్ కోచ్ యన్.ఎం.ఫణికుమార్ ఇంటర్నేషనల్ ఆర్బిటర్ హోదాను సాధించారని అకాడమి డైరెక్టర్ పి.రేణుక తెలిపారు. నగరంలోని చెస్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. ఇటీవల జరిగిన ఫిడే ఆర్బిటర్ కౌన్సిల్‌లో పాల్గొనడం ద్వారా ఇంటర్నేషనల్ ఆర్బిటర్ హోదాను ప్రకటించారని తెలిపారు. దీనితో రాష్ట్రంలో 3వ ఇంటర్నేషనల్ ఆర్బటర్‌గా అర్హత సాధించిన వారిలో ఫణికుమార్ ఉన్నారని తెలిపారు. జూన్ 10 నుండి 17వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగిన గీతమ్ మూడవ ఇంటర్నేషనల్ జిఎం టోర్నమెంట్‌లోనూ, జులై 1 నుండి 3వ తేదీ వరకు మధురైలో జరిగిన ఈస్ట్ సెకండ్ ఇంటర్నేషనల్ జిఎం టోర్నమెంట్, మార్చి 23 నుండి 30వ తేదీ వరకు డిల్లీలో జరిగిన డిల్లీ ఇంటర్నేషనల్ జిఎం టోర్నమెంట్‌లోనూ, భువనేశ్వర్‌లో జూన్ 11న జరిగిన 14వ కిట్ ఇంటర్నేషనల్ చెస్ ఫెస్టివల్‌లో పాల్గొన్నారన్నారు. ఈనాలుగు టోర్నమెంట్‌లో నాలుగు నార్మ్ సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మూడవ ఇంటర్నేషనల్ ఆర్బిటర్‌గా నియమితులయ్యారని తెలిపారు. చెస్‌లో ఇంతటి ఘనత సాధించిన ఫణికుమార్‌ను ఆంధ్ర చెస్ అసోసియేషణ్ సభ్యులు, కోచ్‌లు, పలువురు క్రీడాకారిణులు అభినందనలు తెలిపారు.

# దుర్గగుడి చైర్మన్ కర్నాటికి సిఎం అభినందన



కర్నాటి రాంబాబును అభినందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి

**పజాశక్తి - వన్‌టౌన్ :** దుర్గగుడి అభివద్ధికి పాటుపడుతూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తున్నవని అమ్మవారి ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబును రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభినందించారు. విజయవాడ నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని దుర్గగుడి చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ భక్తుల కోసం చేస్తున్న కషి ఆదర్శనీయమన్నారు. మెరుగైన సదుపాయాలు అందిస్తూ అమ్మవారి ఆలయఖ్యాతి మరింత పెంపొందించేందుకు పాలకమండలి పనితీరు, ప్రధానంగా చైర్మన్ రాంబాబు నిరంతరం భక్తులతో మమేకమవుతున్న తీరు చాలా బాగుందన్నారు. క్యూలైన్లు పరిశీలన, అన్నదానం తనిఖీ భక్తులు ఆలయానికి రాగానే తమ పాదరక్షకలు , బ్యాగులు భద్రపరచుకునే ప్రాంతాలను నిరంతరం పరిశీలన చేస్తూ సామాన్య భక్తులకే పెద్దపీట అనే విధంగా అమ్మవారి సేవ చేయటం ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేందుకు పాలకమండలి పనితీరు అమోఘమన్నారు. దుర్గా ఘాట్‌లో పలు సందర్భాల్లో తనిఖీలు చేసి భక్తుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకునే ఒక మంచి కార్యక్రమంకు నాంది పలకడం అభినందనీయమన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న ప్రత్యేక ప్రధాన కార్యదర్శి



ప్రముఖులకు స్వాగతం పలుకుతున్న ఆలయ ఇఓ భ్రమరాంబ

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గమ్మను రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.కరికల్ వలవెన్ మరియు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లిఖార్జునరావు దంపతుల వారు శుక్రవారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వీరు శ్రీ అమ్మవారి పంచ హారతుల సేవలో పాల్గొన్నారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి వారు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రములు అందజేశారు.

## షాదీఖానా ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాశక్తి - భవానీపురం :** స్థానిక 39వ డివిజన్ గుప్తా సెంటర్ వద్ద గల షాదీఖానా చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ నిర్మించాలని షాదీఖానా కమిటీ వారు స్థానిక మైనారిటీ పెద్దలు స్థానిక పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావుని కోరగా స్పందించిన వెలంపల్లి ఫౌండేషన్ తరుపున ఆ గోడ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఫౌండేషన్ చైర్ పర్సన్ వెలంపల్లి కుమార్తె సాయి అశ్విత స్థానిక ముస్లిం పెద్దలతో కలిసి గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అశ్విత మాట్లాడుతూ ఈ కాంపౌండ్‌వాల్ ను సుమారు రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులైన వెలంపల్లి రాఘవ నరసింహరావు, పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టిటి పోటీలు ప్రారంభం

**ప్రజాశక్తి- విజయవాడ అర్బన్ :** రాష్ట్ర స్థాయీ టేబుల్ టెన్నిస్ రాంకింగ్ ఛాంపియన్షిప్ పోటీలు నగరంలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. పోటీలను డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ విశాల్ గున్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో ప్రావీణ్యత పెంచుకోవాలని అన్నారు. విజయవాడ నగరంలో టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహించిన వారిని అభినందించారు. ఆంధ్ర ప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రెటరీ పి. విశ్వనాథ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ 12 టేబుల్స్ పై జరుగుతుంది అన్నారు. క్రీడాకారుల ప్రతిభని చాటేందుకు ఈ పోటీలు దోహద పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కె పి ఎస్ ప్రకాష్, జాయింట్ సెక్రటరీ బలరాం , పలువురు క్రీడాకారులు, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



టేబుల్ టెన్నిస్‌ను ప్రారంభిస్తున్న విశాల్ గున్ని



టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు



సిఎం జగన్‌ని కలిసిన ఎంఎల్‌ఎ, ఎంఎల్‌సి

## సిఎంను కలిసిన ఎంఎల్‌ఎ, ఎంఎల్‌సి

**ప్రజాశక్తి- నందిగామ :** విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంక్ వజ్రోత్సవ వేడుకలకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీని ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, పలువురు ఉన్నతాధికారులు, జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.




ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో కానూరు విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** రాష్ట్రస్థాయి మానసిక గణిత విశ్లేషణ (అబాకస్ అండ్ బ్రెయిన్ జిమ్) పోటీలలో కానూరు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరచారు. కానూరులోని సిప్ అకాడమి నందు శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలను సంస్థ రీజనల్ మేనేజర్ ప్రవీణ్ తెలిపారు. కంకిపాడులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో సుమారు 900 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈపోటీలో పాల్గొనగా, కానూరుకు చెందిన ఏడుగురు విద్యార్థులు ప్రతిభ కనపరచి బహుమతులు సాధించారని తెలిపారు. కె.అవినాష్, ఛాంపియన్‌గా నిలవగా, కె.దీక్షిత, కె.అభినవ్, కె.చర్మిష, మానస బిందు, జి.పార్థుసాయికిరణ్, సాయి వివిధ కేటగిరిల్లో గెలుపొంది పతకాలు సాధించారని తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులను సిప్ స్టేట్ హెడ్ గోపాలకృష్ణ, బి. సెంటర్ హెడ్ బి.మంజుల అభినందించారు.

## నూతన కోర్టు భవనం పనుల పరిశీలన

**ప్రజాశక్తి - నందిగామ :** నందిగామ పట్టణంలోని నూతన కోర్టు భవన నిర్మాణ పనులను ఆర్ అండ్ బిఎఇ సురేష్, జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు, హైకోర్టు న్యాయవాది ఎక్కిరాల హనుమంతరావు శుక్రవారం పరిశీలించారు. కోర్టు పనులకు సంబంధించి ఎలక్ట్రికల్ వర్క్స్, డోర్స్ ఫిట్టింగ్ నాణ్యత ప్రమాణాలతో గడువు ప్రకారం కోర్టు పనులను పూర్తి చేయాలని కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా జడ్జి పార్లమెంటు సభ్యులు కేశినేని నాని ,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని అని తెలిపారు.



కోర్టు భవనాలు పరిశీలిస్తున్న దృశ్యం